18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

సోమవారం | 11 నవంబర్ 2024 | పేజీలు 13





ఆంధ్రప్రదేశ్‌లోనే ఆ శాఖలో అంతా ఆయనదే హవా , అతి సామాన్య చిరుద్యోగిగా ప్రభుత్వ కొలువులోకి చేరి ప్రస్తుతం 8 జిల్లాల అధికారిగా అర్హత ఉన్న ఎందరో ఉన్నత ఇంజనీర్లను తొక్కేసి అలా అలా అందలమెక్కేశాడు. ఇతని ఉద్యోగ ప్రస్థానం తీరుతెన్నులు , అడ్డదిడ్డంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఎదిగిన విషయాలను మరో కథనంలో వివరిస్తాం. అంతకుముందు కరువు సీమ జిల్లాలో( అనంతపురంలో) కొన్ని ఏళ్లుగా పాతుకుపోయి రూ.కోట్లలో అక్రమ కాసులు వెనకేస్తూ అడ్డదిడ్డ పనులతో ఆ శాఖను అవినీతికి కేరాఫ్‌గా మార్చాడనీ అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం.




# మాయల మరాఠీ!!

అతి తక్కువ సమయంలోనే చిరుద్యోగి నుండి ఎనిమిది జిల్లాల అధికారిగా

- నాడు ఏఈ, డిఈఈల బదిలీలలో తిరకాసులు
- నేడు అమినిటీస్ పదోన్నతుల్లో భారీగా గోల్‌మాల్

ప్రతిభ కలిగిన సివిల్‌కు మోకాలడ్డు మెకానికల్‌కు పెద్దపీట

ఇది అక్రమాలకు అడ్డాగా మారుతున్న పబ్లిక్ హేల్త్ ఎస్ ఈ కార్యాలయం పరిస్థితి

**అనంతపురం, మేజర్ న్యూస్ :**
ఆ తోక వెనకేట్టుసుకుని పక్క వైసిపివాది అయినా ఈయన 2014లోనే టిడిపి ప్రభుత్వంలో అందు లోనూ అనంత నగరపాలకలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా చక్రం తిప్పాడు. అనంత నగర ప్రజల వరదాయిని అయిన ఏపీ ఎండిపి పైప్ లైన్‌లో భారీగా అవకతవకలు చేశారని అప్పట్లోనే అధికార పార్టీకి చెందిన పలు దిన పత్రికలు రాశాయి. ఈయన శిష్యులు అప్పట్లో ఆయన కింద పని చేసిన వారు రూ. కోట్లు ఖర్చుపెట్టి అధునాతన గృహాలు కూడా ఏర్పాటు చేసుకున్నారు. శిష్యుల ఆస్తుల ఇలా ఉంటే ఇక ఆ శిష్యుల గురువైన ఆ అధికారి ఆస్తులు ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. సుతి మెత్తని మాటలతో ఎవరినైనా మాయ చేసి బుట్టలో వేసుకోవడంలో ఈయనకు ఈయనే సాటి. ఆయన అనుంగు శిష్యులను రాష్ట్రవ్యాప్తంగా పలు కీలక మున్సిపాలిటీలలో వేయించుకొని బోలెడంత అవినీతి చేయించాడని తెలిసింది. ఆయనకు అనుకూలమైన ఆ ఇంజనీర్లకు ఎక్కడికి కావాలంటే అక్కడికి ఎప్పుడు పడితే అప్పుడు డిప్యూటీ ఈఎన్ సీ బ్రహ్మాజీ ద్వారా బదిలీలు చేయించుకుంటూ మరి ఆ శాఖలోనే చక్రం తిప్పుతుండడం విశేషం.

**ఇక ప్రత్యేకమైన అవినీతి విషయానికి వస్తే...**
**నాడు ఏఈ, డిఈఈ ల బదిలీల్లో తిరకాసులు**

ఇటీవల జరిగిన ఏఈ, డీఈఈల బదిలీలను ఓసారి పరిశీలిస్తే ఇవి కూడా బదిలీలు అంటారా అని ఆశ్చర్యం కలగకమానదు. బదిలీలలో జరిగిన అక్రమాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన **'మేజర్ న్యూస్'** సెప్టెంబర్ 29న నారాయణ అటు కాస్త చూడండి, 'బ్రహ్మాజీ ఇదేం పని' అంటూ ఓ కథనాన్ని

03



# రిజిస్ట్రేషన్ శాఖలో వసూళ్ల రాజా..!

జోరుగా అనధికార రిజిస్ట్రేషన్

- డాక్యుమెంట్‌కు రూ.20 వేలు నుండి 50 వేలు వసూళ్లు
- బాస్ చెప్పిన రేటు ఫిక్స్
- ఆశాఖలో ప్రయివేటు వ్యక్తులదే హవా
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి

గుత్తి రిజిస్ట్రేషన్ శాఖ అవనీతికి అడ్డాగా మారింది. ఆ శాఖలో ఏపని కావాలన్న ఆధికారులకు ముడుపులు సమర్పించుకోవా ల్సిందే. డాక్యుమెంట్ కదలాలంటే క్రింది స్థాయి నుండి పై స్థాయి ఆధికారుల వరకు చేయి తడపందే పనులు జరిగే పరిస్థితి లేదు.. రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు కార్యాలయానికి వెళ్లాలంటే ప్రజలు రైతులు భయభ్రాంతులకు గురువుతున్నట్లు సమాచారం.

**గుత్తి, మేజర్ న్యూస్ :** కాసులుంటేనే కార్యాలయంలో పని జరుగుతుంది. లేని పోని సాకులతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. శాఖలో పేద మధ్యతరగతి ధనవంతుడు అనే తేడా లేదు ఒక్కొక్క పనికి ఒకరేటు ఏర్పాటు చేసి ముక్కుపిండి వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రూ.500లతో జరిగే పని రూ.5000లు కోర్టు వివాదంలో ఉన్న స్థలం రిజిస్ట్రేషన్ వేలల్లో వసూళ్లు ఇలా ప్రతి పని కి ఒక రేటు విభజించి వసూళ్లు చేయడం పారిపాటిగా మారింది. ఇటీవల ఆ శాఖలో పీఠమేక్కిన ఆధికారుల

మిగతా 4లో

క్రిస్టియన్ ఆస్తులపై

## చర్చకు నేను సిద్ధం.. మీరు సిద్ధమా..?



వైసీపీకి గతి లేకనే మీకు జిల్లా ఇన్‌చార్జ్ పదవి

- కళ్యాణదుర్గం నుంచి పోటీ చేసి పెనుకొండకు ఎందుకొచ్చారు
- లేకపోతే మరో విధంగా సమాధానం చెప్పేవాళ్లం
- వైసీపీ హయాంలోనే భూ కబ్జాలు అది తెలుసుకొని మాట్లాడాలి
- మాజీ మంత్రి వ్యాఖ్యలను తప్పు పట్టిన ఎమ్మెల్యే కందికుంట

08



## జెసి తోనే ఆలయాల అభివృద్ధి సాధ్యం..

హర్షం వ్యక్తం చేస్తున్న తాడిపత్రి ప్రజలు..

**కార్తీక మాసంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు..**

**శివాలయం ముందు సర్వాంగ సుందరంగా రంగవల్లులతో ప్రత్యేక ఆకర్షణ..**

04

**తాడిపత్రి మేజర్ న్యూస్ :**
పురాతన దేవాలయాలకు కేంద్రమైన తాడిపత్రిలోని పలు దేవాలయాలను తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అభివృద్ధి చేస్తున్నారు.

అందులో భాగంగా సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో కార్తీక మాసం ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన రంగవల్లులు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. గుడి ముందు నూతనముగా తారు రోడ్డు వేయించి వాటిపై వివిధ రకాల రంగవల్లులను ఏర్పాటు చేయించడం ద్వారా



## ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై శరత్ చంద్ర



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని పెన్నానది పరీవాహక ప్రాంతంలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని శింగనమల ఎస్సై శరత్ చంద్ర తెలియజేశారు.మండలంలో పెన్నానది పరివాహక ప్రాంతా లైన కల్లుమడి, తరిమెల, నిదనవాడ, రాచేపల్లి, ఇరువెందుల, సలకంచెరువు, ఉల్లికల్లు, ఉల్లికంటిపల్లి గ్రామాల ప్రజలు ఎవరు కూడా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలించకూడదని తెలియజేశారు. కూత లేరు వంక పరీవాహక ప్రాంతంలో ఉన్న పెరవలి, పెద్ద జలాలపురం, చీలేపల్లి, కొరివిపల్లి, జులా కాలువ, సోదనపల్లి తదితర గ్రామ ప్రజలు అనుమతిని లేనిదే ఏటువంటి అవసరాలకైనా ఇసుక తరలించకూడదని తెలియజేశారు. శింగనమల మండల తహశీల్దార్, శింగనమల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, శింగనమల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వారి పరివేక్షణలో 24X7, 24గంటలు గ్రామ రెవెన్యూ అదికారులు, పంచాయతీ సెక్రటరీ, వీఆర్వోలు, వీఆర్ఏలు, పోలీస్ సిబ్బంది పర్యవేక్షిస్తున్నట్లు తెలియజేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు.మండల వ్యాప్తంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలించాలని చూస్తే అటువంటి స్తూ వారిపై చట్ట పరమైన గట్టి చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలియజేశారు.

## కమ్మ సేవా సంఘం కార్యవర్గ కమిటీ ఎంపిక



**గుత్తి, మేజర్ న్యూస్ :** కమ్మ సేవా సంఘం నూతన కమిటీని ఆదివారం ఎంపిక చేయడం జరిగింది. పట్టణంలోని మన్రో సత్రం నందు కమ్మ సేవా సంఘం కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులుగా గోపినేటి సురేంద్రను ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా గౌరవ అధ్యక్షులు గా పయ్యావుల కేశన్న, కార్యదర్శి ఎలాటి లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాక్షులు సర్పంచ్ భరత్, గూడూరు నారాయణ స్వామి, కోశాధికారి లాయర్ మల్లికార్జున, సహయ కార్యదర్శి గా పొనేకంటి రమేష్, నడిపినేని గిరిప్రసాద్ నాయుడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులను కమ్మ సంఘం నాయకులు, కులస్తులు, అభినందనలు తెలిపారు. మాపై నమ్మకం కమ్మ సేవా సంఘం కమిటీలోగా బాధ్యత ఇచ్చిన సందర్భంగా అధ్యక్షులు తో పాటు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు యంకే చౌదరి, బోర్ వేల్ నాగరాజు, చెరుకూరి లక్ష్మణ్, లక్షీకాంత నాయుడుతో తదితరులు పాల్గొన్నారు.

## ఎనుములదొడ్డిలో ఉచిత కంటివైద్య శిబిరం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎనిమిది గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు మంజుయాదవ్, సజ్జలవెంకటేశ్లు తెలిపారు. కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు స్ఫూర్తితో సక్షమ్ దివ్యాంగుల సేవకేంద్రం సహకారంతో మంజుయాదవ్, సజ్జల వెంకటేష్ కడప పుష్పగిరి హాస్పిటల్ వారు ఉచితకంటివైద్య శిబిరంనిర్వహించారు.ఈకార్యక్రమంలో 100 మంది కంటి సమస్య చికిత్స హాజరు కాగా స్క్రీనింగ్ పరిక్ష తరువాత 38మంది ఆపరేషన్ కి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్ గౌడ్, చాంద్ భాష, ఎంపీటీసీ మమత మల్లికార్జున, బీజేపీ జిల్లా నేత ఆదినారాయణ, కోకన్వీనర్ గంగాధర్, సక్షమ్ ప్రతినిధులు భాస్కర్, అనుమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

### అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపుతూ మండలంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపుతూ రౌడీ షీటర్లకు తనదైన కౌన్సిలింగ్ ఇస్తూ తనకంటూ మండలంలో అనతి కాలంలోనే విధి నిర్వహణలో మండలం లో మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరేహాళ్ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి సూర్య పలకరించగా కొన్ని విషయాలు ఆయన సూర్యతో పంచుకున్నారు. 2024 ఫిబ్రవరి నెలలో అనంతపురం జిల్లా డి. హీరేహాళ్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. ఆయన వచ్చిన రెండు నెలల్లోనే ఎలక్షన్ సంగ్రామాన్ని నిర్మిరంగా పూర్తి చేశారూ. విధి నిర్వహణలో రౌడీ షీటర్లకు మండలంలో నిత్యం కౌన్సిలింగ్ ఇస్తూ, మండలంలోని పలు గ్రామాల నుంచి సమస్యలపై స్టేషన్కు వచ్చిన బాధితులతో సోదర భావంతో మెలుగుతూ తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న నిగర్వ నిరంబరుడు అనడంలో సందేహం ఏమి లేదు. 9 నెలలుగా ఆయన విధి నిర్వహణలో మండలంలో తనదైన ముద్ర వేసుకున్నారు. రాత్రింబవులు గస్తీ నిర్వహిస్తూ, అంతరాష్ట్ర



చెక్పోస్టులపై ఎప్పటికప్పుడు నిరంతరం నిగా పెడుతూ సిబ్బందికి సూచనలిస్తూ తరదైన శైలిలో ముందుకు వెళ్తున్న ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి. అనంతపురం జిల్లా యాడికి నుంచి హీరేహాళ్ స్టేషన్ కు గా తొమ్మిది నెలల క్రితం ఆయన బదిలీపై వచ్చారు. మండలంలో అక్రమ మద్యం పైన, మట్కా, పేకాట్రాళ్లపైన కొరడా దులిపించేస్తున్నారు. ఎక్కడ మండలంలో పేకాట్రా లాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించి నేరాలు జరగకుండా ముంద స్తులో భాగంగా పనిలో నిమగ్నమయ్యారు. అంతేకాకుండా మండలంలో కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున మద్యాన్ని నిలవరిస్తూ, అక్రమ మద్యానికి అరకట్టి వేశారు. ఇలా మండలంలో అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న ఎస్ఐగా ఏ. గురు ప్రసాద్ రెడ్డి ని మండల ప్రజలు అనుకుంటున్నారు. అంతేకాకుండా అవేర్నెస్ ప్రోగ్రాములతో ప్రతి పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు తనదైన శైలిలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఇలా ఆయన చేస్తున్న సేవలకు మండల ప్రజలు అబ్బుర పోతున్నారు. ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి సేవలు అమోఘం అంటూ మండల ప్రజలు కితాబిచ్చారు.

## అక్రమ మద్యం పై నాలుగవ పట్టణ పోలీసుల ఉక్కు పాదం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నందమూరి నగర్లో బెల్ట్ షాప్ నిర్వహించేందుకు ఒక వ్యక్తి 50 మద్య బాటిల్లను తీసుకెళ్తుండగా, రాబడిన సమాచారంతో అనంతపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అల్లా బకష్ నిందితుడని అరెస్ట్ చేశారు. అతని నుండి 7000 రూపాయల విలువైన 50 మద్యం క్వార్టర్ బాటిల్లను స్వాధీనం చేసుకొన్నారు. మొత్తాన్ని అరెస్ట్ చేసి అతనిపై కేసు నమోదు చేసినారు. అంతపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా అక్రమంగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్న గ్యాంబ్లింగ్, మట్కా వంటి నేరాలుకు పాల్పడుతున్న వారీపై కఠిన చర్యలు తీసుకుంటామని, అటువంటి అసాంఘిక కార్యక్రమాల గురించి సమాచారం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాము.

## కలసి ఉంటే కలదు బలం

### ఘనంగా బలిజ వంశీయుల కార్తీక వన భోజనం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** కలిసి ఉంటే కలదు బలమని, కలిసి ఉంటే ఎన్నో సమస్యలను పోరాడవచ్చు అని గుంతకల్లు బలిజ వంశీయులు పేర్కొన్నారు. గుంతకల్ మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న శ్రీ వివేకానంద పార్కులో బలిజ వంశీయుల కార్తీక వనభోజనా కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాయల్ రంగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు శ్రీ గుమ్మనూరు నారాయణస్వామి టిడిపి నాయకులు హాజరయ్యారు. గుంతకల్లు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున బలిజ కులస్తులు అధికారులు వ్యాపారవేత్తలు ఉద్యోగస్తులు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముందుగా చిన్నారుల నృత్యాలు పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. బలిజ కులస్తుల పెద్దలు మాట్లాడుతూ బలిజ వంశీయులు అంటే పేరుగాంచిన వారిని అందరూ కలిసికట్టుగా ఉంటేనే సమస్యలు అధిగమించవచ్చని అన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఒక కొల్లము అంటే ఒక కుటుంబం అన్ని అందరు కలిసి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా మంచిదని ఇలాంటి వాటికి పిలవడం చాలా సంతోషమని అన్నారు. బలిజ వంశీయులు రాజకీయాల్లోనూ ముందున్నారని అలాగే యువత కూడా వారిని ఆదర్శంగా తీసుకొని ఎదగాలని పేర్కొన్నారు. అనంతరం అందరూ కలిసి భోజనాలు చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో జనసేన పార్టీ వాసగిరి మణికంత, బండారు ఆనంద్, విశ్వనాథ్ నాకు సముద్రం శ్రీదేవి శ్రీమతి ఉమాదేవి వంకారు చిప్పగిరి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా బాలల పండుగ ప్రతిభ పోటీలు

### వందల సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో ఆదివారం సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల పండుగ ప్రతిభ పోటీల కార్యక్రమం కన్నుల పండుగ జరిగింది. మండలవ్యాప్తంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యార్థిస్థాయి నుండి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విలువలతో కుడినా విద్య అందిస్తూ సమాజ మార్పు కోసం అడుగులు వేస్తున్న సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నవంబర్ 14న జరిగే బాలల దినోత్సవ కార్యక్రమం పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు పలురకల ప్రతిభ పోటీలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులందరికీ జూనియర్ సీనియర్లుగా విభజించి ఉపన్యాసం, పద్యంచెప్పటం, కథలు చెప్పడం, చిత్రలేఖనం, మట్టితో బొమ్మలు తయారు చేయడం లాంటి అనేక ప్రతిభ పోటీలను నిర్వహించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో మండల వ్యాప్తంగా 320మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసే కార్యక్రమంలో బహుమతులు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు టి.రాజు, జగదీష్, ఉమాదేవి కోఆర్డినేటర్లు శ్రీకాంత్, దిలీప్ మండలవ్యాప్తంగా అన్ని విలువలబడుల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సమాజ కాంతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సాయి, అఖిలప్రసాద్, మంజునాథ్, సవిత్రమ్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విరబూసిన బ్రహ్మ కమలాలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో ముత్తులూరు అనిత, పెన్నహోబిలం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ముత్తులూరు అశోక్ కుమార్ దంపతుల గృహం పెరట్లో ఐదు బ్రహ్మ కమలాలు విరబూసాయి. ఎప్పుడో, ఎంతో అరుదుగా పూసే బ్రహ్మ కమలాలు ఆదివారం వేకువ జామునే ఒకేసారి ఐదు బ్రహ్మ కమలాలు విరబూయడంతో ముత్తులూరు అనిత కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆనందం పంచుకున్నారు. బ్రహ్మ కమలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతో ప్రత్యేకత కలిగిన పుష్పాలు వారి గృహంలో వికసించడంతో స్థానిక మహిళలతో పాటు గ్రామస్తులు వాటిని చూసేందుకు తరలివచ్చారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ ముత్తులూరు అనిత మాట్లాడుతూ తమ ఇంట్లో బ్రహ్మ కమలాలు వికసించడం ఆనందంగా ఉందన్నారు. నాలుగేళ్ల క్రితం ఈ మొక్కలు నాటినట్లు తెలిపారు. గతంలో ఇదివరకే మూడుసార్లు కమలాలు విరబూసినట్లు చెప్పారు.

## మీ స్నేహితులను, బంధువులను ప్రతి ఒక్కరికి టీడీపీ సభ్యత్వం నమోదు చేయించండి

### కూడేరు టీడీపీ మండల కన్వీనర్ మురళి

**కూడేరు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అక్టోబర్ 26, 2024 నుండి ప్రారంభమైన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024-2026 లో మీ స్నేహితులను మీ బంధువులను మీ ప్రాంతంలోని ప్రతి ఒక్కరిని సభ్యులుగా చేర్పించాలని కూడేరు మండల టిడిపి కన్వీనర్ మురళి ఆదివారం కూడేరు మండలంలో జరిగిన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పేర్కొన్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ మరియు పయ్యావుల శీన ఆదేశాల మేరకు కూడేరు మండలం ముద్దలాపురం, కరట్లపల్లి గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మురళి కు రుగుంట మలోబులు, కూడేరు మండల సీనియర్



నాయకులు జయప్రకాష్ గౌడ్, బాట వెంకటేశులు బొమ్మయ్య, చంద్ర, నిరంజన్ చౌదరి, మర్రి స్వామి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మాయల మరాఠీ!!

మొదటి పేజీ తరువాయి

ప్రచురించాము. మళ్లీ ఎవరైనా పాఠకులు గాని ఉన్నతాధికారులు గాని ఆ కథనాన్ని పరిశీలించాలంటే ఈ పేపర్ సూర్య పరిశీలించగలరు. అందులో స్పష్టంగా సుస్పష్టంగా 'ఎక్కడి వారు అక్కడే ఇదేమి బదిలీ' అంటూ స్పష్టంగా ఉదాహరణలతో పాటు రాశాము. అత్యంత అవినీతి ఆరోపణలు ఉన్న వారికి మరి ముఖ్యంగా ఎప్పుడు పడితే అప్పుడు బదిలీల బ్యాన్ ఉన్న సమయంలో కూడా బదిలీలు చేశారన్నది అక్షర సత్యం. అందుకు మరో పక్కా ఉదాహరణ నగరపాలక సంస్థలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న సుభాష్. ఈయన బదిలీలు బ్యాన్ ఉన్న సమయంలోనే అనంతపురం నగరపాలక సంస్థకు డీఈ గా వేయించుకు న్నారు. ఈయనే కాదు, ప్రస్తుతం అనంతపురం నగరపాలక సంస్థ నుండి తాడిపత్రికి పోయిన రాంప్రసాద్ రెడ్డి పై తీవ్ర అవినీతి ఆరోపణలు ఉన్నాయి రూ. కోట్లలో దొంగ బిల్లులు పెట్టి అవినీతికి పాల్పడ్డారని నగరపాలకలోని అన్ని వర్గాలు విమర్శించాయి. ఈయనతో పాటు అవినీతి బాటలో దాక్షాయిని. పది రూపాయలు ఖర్చు చేస్తే నూరు రూపాయలు బిల్లు పెట్టి ఎలా క్యాష్ చేసుకోవాలో ఈమెకు తెలిసిన ట్లుగా ఏ అధికారికి తెలియదన్నది అదే కార్యాల యంలో చర్చ నడుస్తుంది. ఈమెపై కూడా **"నేటి దినపత్రిక సూర్య"**లో "మాకు వద్దు బాబోయ్ ఈ దాక్షాయిని" అంటూ పలు మున్సిపల్ కార్యాల యలలో ఈమే ను సాగనంపిన తీరును, అనంతలో ఓ ఐఏఎస్ ( పాత మున్సి పల్ కమిషనర్ మెఘ స్వరూప్ )కూడా ఈమె ఇక్కడ వద్దని ప్రభుత్వానికి లేఖ పంపిన పరిస్థితిని కూడా కథనం రూపంలో ప్రచురించాము.

### నేడు అమినిటీస్ పదోన్నతుల్లో భారీగా గోల్మాల్

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అమినిటీస్‌కు పదోన్నతి కల్పించి ఏఈలుగా అవకాశం కల్పించాలని భావించింది. ప్రభుత్వ ఉద్దేశం మంచిదే అయినప్పటికీ అడ్డదారిలో వచ్చిన మన ఇన్చార్జి ఎస్ ఈ పబ్లిక్ హెల్త్ మరోసారి ఈ పదోన్నతుల్లో చేతివాటం ప్రదర్శిస్తూ తాను మాయల మరాఠీ అనేది మరోసారి నిరూపించుకుంటున్నారని తెలిసింది. వాస్తవానికి బీటెక్ సివిల్ చేయడం చాలా కష్టం వందమంది పరీక్ష రాస్తే కేవలం 40 శాతం మంది మాత్రమే విద్యార్థులు పాస్ అవుతారు. అందువల్లే ప్రభుత్వాల సైతం అత్యంత ప్రతిభ కలిగిన వీరికి పదోన్నతులు అవకాశం కలిగినప్పుడు అది రిజర్వేషన్ అయినా సరే ఓపెన్ క్యాటగిరి అయినా సరే మొదటి ప్రాధాన్యత ఇవ్వడం పరిపాటి. అయితే మన పబ్లిక్ హెల్త్ ఇన్చార్జ్ అధికారి సివిల్ చదివి న విద్యార్థులకు పదోన్నతుల్లో మోకాలు అడ్డుపెట్టి మెకానికల్, ఎలక్ట్రికల్ చదివిన వారికి పెద్దపీట వేస్తూ వారికి అన్యాయం చేస్తున్నారన్న ఆరోపణలు బహిర్గతంగా వినిపిస్తున్నాయి. ఇదే కాదు సంవత్సరం రెండేళ్లు ఎవరికి తెలియకుండా వెళ్లిపోయిన కొందరు అమినిటీస్ కు ఈసారు ప్రభుత్వానికి రిపోర్ట్ పంపకుండా తనదైన రీతిలో పెద్దపీట వేస్తున్నారని తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో సివిల్ చదివిన వారికి 100% పదోన్నతులు కల్పించాల్సి ఉండగా 10 శాతం పదోన్నతులు పొందాల్సిన మెకానికల్, ఎలక్ట్రిక్ వారికి 100 శాతం కల్పిస్తూ సివిల్ చదివిన వారికి అన్యాయం జరుగుతున్నదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ఇలా చెప్పుకుంటూ పోతే ఈ మాయల మరాఠీ తన ఉద్యోగ ప్రస్థానం ఎన్ ఎం ఆర్ గా, ట్రేసర్ గా ప్రారంభించి ఇన్చార్జ్ పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ గా ఎదిగిన తీరు అదే అదే ఆయన సర్వీస్ రిజిస్టర్‌ను పరిశీలిస్తే ఎవరికైనా దిమ్మ తిరగాల్సిందే. మన అనంతపురం జిల్లాలోనే ఎందరో సీనియర్లు ఇతని కన్నా అది ఆర్ అండ్ బి కావచ్చు, ఇరిగేషన్ కావచ్చు, పంచాయతీరాజ్ కావచ్చు, అంతెందుకు నగరపాలక సంస్థలోని ఎస్ ఈ కూడా ఇతని కన్నా చాలా సీనియర్. అంతమంది ఉన్నప్పటికీ కేవలం ఒక( ఈ ఈ) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు పబ్లిక్ హెల్త్ ఇన్చార్జిగా ఎస్ ఈ గా అది కూడా ఎనిమిది జిల్లాలకు అధికారిగా నియమించడం వెనుక డిప్యూటీ ఈఎన్ సి బ్రహ్మాజీ పాత్ర ఏ పాటి తో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. మరో విశ్లేషణాత్మక కథనంతో మరిన్ని ఆధారాలను జోడించి మీ 'మేజర్ న్యూస్' పాఠకుల ముందుకు వస్తుందని తెలియజేస్తున్నాము.



## 34సంవత్సరాల తర్వాత కలుసుకున్న
# 1990-1991 బ్యాచ్ విద్యార్థులు

**వేదికయిన కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల**

**గురుదేవులను సత్కరించిన పూర్వపు విద్యార్థిని విద్యార్థులు**

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 34 సంవత్సరాల తర్వాత 1990- 91 చదువుతున్న పూర్వపు విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి చదువులు చెప్పిన గురుదేవులకు శాలువాలు పూ లహారాలతో మూమెంట్ లు ఇచ్చి ఘనంగా సత్కరించార్ను గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వర గురు సాక్షా పరబ్రహ్మ తస్మైశ్రీ గురవేం నమః అంటూ గురువులైన అంజన్ రెడ్డి,దస్తగిరి గురువులను పూర్వపు విద్యార్థులు అందరూ నమస్కరించి పాదాభివందనం చేశారు.

అందరూ కుటుంబాలతో కలిసి వచ్చి ఒకరికి ఒకరు పరిచయం చేసుకొని వారి యొక్క పాత గుర్తులను జ్ఞాపకం చేసుకున్నారు, అందరూ కలిసి ఒకే చెట్టు నీడలో చదువుకొని పాఠశాల చదువుకు గుడ్ బై చెప్పి పై చదువులు చదివి వివిధ వ్యవస్థలలో ఉద్యోగాలు చేస్తూ వివిధ రకాల పనులు చేస్తూ పెళ్లి చేసుకొని పిల్లలతో జీవనం కొనసాగిస్తూ 34 సంవత్సరాల తర్వాత చిన్ననాడు చదువుకున్న పాఠశాలలో ఒక్కసారిగా అందరూ కలుసుకొని మాట్లాడుతుంటే అందరి కళ్ళు చెమ్మగిల్లాయి,అందరికీ ఆ చిన్ననాటి బాల్యం మరలా వస్తే బాగుంటుంది అని మాటలతో మురిసిపోయారు, 34 సంవత్సరాల జీవిత కాల విశేషాలను ముచ్చట్లతో మాట్లాడుకుంటూ ఉంటే వారి హృదయాలు ఆనందంతో నిండిపోయాయి, అందరూ కలిసి చేసిన కల్చరల్ ప్రోగ్రామ్స్ అందర్నీ ఆకట్టుకున్నాయి, అందరూ కలిసి భోజనాలు చేశారు. మనం చదువుకున్న పాఠశాలకి అందరూ కలిసి ఏదైనా గుర్తుండిపోయే బహుమతి ఇవ్వాలని నిర్ణయించుకున్నారు.

## శ్రీవారి సిద్ధి వినాయక
# ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం

**మొదటి రోజు ఘనంగా హెూమాలు వాస్తు పూజలు**

**ప్రజల సుఖశాంతులతో ఉండాలని హెూమాలు యజ్ఞాలు**

**మలయాళ పండితుడు బ్రహ్మశ్రీ శ్రీరంగం సరున్నోహన్ తంత్రి**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ప్రజలు సుఖశాంతులతో ఉండాలని హెూమాలు, యజ్ఞాలు చేస్తున్నట్లు మలయాళ పండితులు బ్రహ్మశ్రీ శ్రీరంగం సరు న్మోహన్ తంత్రి పేర్కొన్నారు. ఆదివారం శ్రీ వరసిద్ధి వినాయక ధ్వజ స్తంభ ప్రతిష్టా కార్యక్రమం లో భాగంగావేద పండితులచే మొదటి రోజు హెూమాలు వాస్తు పూజలు భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుడు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పంటలు బాగా పండాలని యజ్ఞాలు యాగాలు హెూమాలు చేస్తున్నామన్నారు. మండల కేంద్రంలో ఉన్న వినాయకుడు అత్యంత శక్తివంతమైన వినాయకుడని, బెలుగుప్ప గ్రామంలో నాలుగు రోజులపాటు శ్రీ వరసిద్ధి వినాయక ధ్వజస్తంభ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెలలో కర్ణాటక నందు ఉన్న బెంగళూరు పట్టణంలో ఒక గొప్ప యాగాన్ని కూడా నిర్వహిస్తున్నామని, అలాగే దుబాయ్ దేశంలో అబి దూబి పట్టణంలో కూడా మహాయాగం నిర్వహిస్తున్నామని. జనవరి నెలలో తమిళనాడు రాష్ట్రం లోని కోయంబత్తూర్ పట్టణంలో కూడా విశిష్ట పూజా కార్యక్రమాలు జరిపిస్తున్నామన్నారు. బెలుగుప్ప నందు వినాయకుడి దగ్గర బొడ్రాయి చాలా దిగువన ఉందని దాన్ని కొద్దిగా పైకి లేపి పూజలు



నిర్వహిస్తామన్నారు. మొదటి రోజు పూజా కార్యక్రమంలో భాగంగా ఏడు గంటలకు అష్ట ద్రవ్య మహా గణపతి హెూమము, వాస్తు పూజ సాయంత్రం నాలుగు గంటలకు వాస్తుబలి, వాస్తు హెూమాలను వేద పండితులు నిర్వహించారు. 11వ తేదీ సోమవారం ఉదయం 7గంటలకు మహాగణపతి హెూమం, మృత్యుంజయ హెూమం, లక్ష్మీ వినాయక హెూమం, మహా సుదర్శన హెూమం, సాయంత్రంగాయత్రి హెూమం, భగవతి పూజ దీపారాధన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి హెూమాలను తిలకించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద అందించారు వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగాణంమంత కిటకిటలాడింది.

### సన్ రైజర్స్ పాఠశాల కరస్పాండెంట్
## ఇంట్లో వికసించిన బ్రహ్మ కమలాలు

కార్తీక మాసంలో పూలకు పూజలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన బెళుగుప్ప సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ మారెన్న ఇంట్లో శనివారం రాత్రి ఐదు బ్రహ్మ కమలాలు వికసించాయి. గత మూడు సంవత్సరాల క్రితం నాటిన మొక్క పెద్దదై రెండు సంవత్సరాలుగా బ్రహ్మ కమలాలను పూస్తుంది. మూడు నెలల క్రితం కూడా 12 బ్రహ్మ కమలాలు పూసాయి. శనివారం రాత్రి ఐదు బ్రహ్మ కమలాల వికసించడంతో మారెన్న, నాగమణి దంపతులు బ్రహ్మ కమలం మొక్కకు ప్రత్యేక పూజలు నిర్వహించి. విరబూసిన బ్రహ్మ కమలాలను స్థానిక శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమాలకు అందజేశారు.

## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ (కోఆర్డినేటర్) ఇంచార్జ్‌గా దౌల్తాపురం కె ప్రభాకర్ ఎన్నిక



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీగా దౌల్తాపురం కె ప్రభాకర్ ఎన్నిక అయ్యారు. ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయాక 2014 - 2019-2024వ సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ టికెట్ పై పోటీ చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావాలని పని చేస్తున్న నాకం తిరిగి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా నియమించినందుకు ఏపి పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జిల్లా ఇంచార్జు తమతం వెంకట నరసింహులకు, జిల్లా అధ్యక్షులు మధుసూధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

### ప్రభుత్వ కార్యాలయాల్లో
# పాత్రికేయుల పెత్తనం

**అధికారంలో ఉన్నాం అంటూ హల్ చల్...**
**అసహనం వ్యక్తం చేస్తున్న అధికారులు, సిబ్బంది**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కార్యాలయాల్లో పసుపు చొక్కా వేసుకున్న ఒకరిద్దరు పాత్రికేయులు అక్కడ పెత్తనం చలాయిస్తున్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అధికారంలో తామే ఉన్నాం అంటూ హల్చల్ చేస్తున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో కొంత మంది అధికారులు, సిబ్బంది వారి చేష్టల పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. తహశీల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్, హౌసింగ్, ఉపాధి, దేవదాయ శాఖ కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితులు వాపోతున్నారు. పనివేళల్లో కార్యాలయంలోకి వెళ్లి అక్కడ వీరెక్కడ, వారెక్కడ అని సందడి చేస్తూ సిబ్బందిని సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్రంలో కీలకమైన ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడంతో, అక్కడి నుంచే ఉరవకొండ ప్రాంత అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించి, అభివృద్ధి పనుల పట్ల వేగం పెంచే దిశగా చర్యలు చేపడుతున్నారు. ఇలాంటి తరుణంలో అధికార పార్టీని ఆ ప్రతిష్టపాలు చేసే విధంగా ఒకరిద్దరి పాత్రికేయులు బెదిరింపు ధోరణి ఏమిటని అధికార పార్టీ శ్రేణులు కొందరు మదన పడుతున్నారు. ఇటీవల ఒకరిద్దరి వేధింపులను తాళలేక ఒక అధికారి విసిగిపోయి,బెదిరిస్తే బెదిరేది లేదని సుతి మెత్తగా మందలించి, మీ ప్రవర్తన ఇలాగే కొనసాగిస్తే సమస్యను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకుపోతామని హెచ్చరించినట్లు తాజా సమాచారం. ఇలాంటి బెదిరింపు ధోరణి ఇకనుంచి అయినా మానుకోవాలని, లేదంటే మిగిలిన పాత్రికేయులతో పాటు సమాజంలో పత్రికా రంగంపై ఉన్న గౌరవ మర్యాదలు దెబ్బతినే పరిస్థితి లేకపోలేదని పలువురు కోరుతున్నారు.

# జెసి తోనే ఆలయాల అభివృద్ధి సాధ్యం..





▸▸ మొదటి పేజీ తరువాయి

తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ప్రాచీన దేవాలయాలకు నూతన వైభవం తీసుకొస్తున్నారు. దేవాలయాలను అభివృద్ధి చేస్తున్న జెసి దృఢ సంకల్పాన్ని తాడిపత్రి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతిస్తున్నారు. కార్తీక మాసం సందర్భంగా ఎన్నడూ లేని విధంగా ఈసారి పుర ప్రముఖులతో సమావేశం ఏర్పాటు చేసి ఆలయ అభివృద్ధిపై అందరి సూచనలు సలహాలు తీసుకుంటున్నారు. కార్తీక సోమవారాల్లో భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులు ఎవరికీ ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జేసీ ప్రభాకర్ రెడ్డి ఆలయ సిబ్బందిని అధికారులను ఆదేశించారు.



## కార్తీక శోభను సంతరించుకున్న బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం

తాడిపత్రి పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన పురాతనమైన బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం లో కార్తీక శోభ సంతరించుకుంది. అనుకున్న అభివృద్ధిని సాధించడానికి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి సిద్ధమయ్యారు. నూతన తారు రోడ్డు నిర్మాణం చేపట్టారు. తారు రోడ్డు పై రంగురంగుల ముగ్గులు గుడికి వచ్చే భక్తులను ఆకర్షిస్తున్నాయి. గుడి నలువైపులా వెన్నెల ను తలపించేలా ఎల్ఈడి దీపాలు, పరిసర ప్రాంతాల పరిశుభ్రత, పచ్చదనంగా తీర్చిదిద్దారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్లకు అన్ని విధాల ఏర్పాట్లు చేశారు.దేవాలయం వెలుపల, లోపల రంగు రంగుల దీపాలతో బహు సుందరంగా ముస్తాబు చేశారు. బుగ్గ రామలింగేశ్వరుని కి, పార్వతి దేవి అమ్మవారికి అంగరంగ వైభవంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి నామస్మరణతో శివయ్య దర్శనానికి తరలివస్తున్నారు.

---

## రిజిస్ట్రేషన్ శాఖలో వసూళ్ల రాజా..!

▸▸ మొదటి పేజీ తరువాయి

అక్రమ వసూళ్లు కు అంతు లేకుండా పోయింది. బాస్ చెప్పిన రేటు ఫిక్స్ చెప్పిన ముడుపులు ఇవ్వల్సిందే లేదంటే కొర్రిలే, ఇంతా ముడుపులు ఇవ్యాలేక పరిసర ప్రాంతాల్లోని ప్రజలు బెంబేలెత్తిపోతన్నారు. దాంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా పడే అవకాశాలు ఉన్నాయి. పనికోసం కార్యాలయంకు వెళ్లితే డాక్యుమెంట్ రైటర్లు సారు అడిగిన రేటుకైతేనే పని జరుగుతుందని ఖారఖండిగా చేప్పుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

### అక్రమ రిజిస్ట్రేషన్‌కు రూ.50వేలు

పట్టణంలో గుత్తి కోట పరిసర ప్రాంతాల్లో కొన్ని సంవత్సరాలుగా క్రితం గృహాలు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు. కాగా గుత్తి కోట పరిధిలో నిర్మించుకున్న గృహాలు అక్రమ కట్టాడాలుగా గుర్తించి గుత్తి కోట సంరక్షణ సమితి సభ్యులువాటిని రిజిస్ట్రేషన్ చేయకూడదని నిబంధనలు విధించారు. అయితే ఇటీవల ఇంటి రిజిస్ట్రేషన్ వచ్చిన వారోతో రూ. 50 వేలు తీసుకొని రిజిస్ట్రేషన్ చేసినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. అంతేకాకుండా రిజిస్ట్రేషన్ శాఖలో కసులకు కక్కుర్తి పడి అనాధికారి స్థలాలకు రిజిస్ట్రేషన్ జరుగుతున్నట్లు అరోపణల బహిరంగంగా వినిపిస్తున్నాయి.

### అనుమతులు లేని ప్లాంట్‌లకు రిజిస్ట్రేషన్లు

పట్టణంతో పాటు గ్రామీణా ప్రాంతాల్లో అనాధికారింగా వేసిన వేంచర్లు లో విక్రయాలు చేస్తున్న ప్లాంటు లకు రిజిస్ట్రేషన్ చేస్తు ఆధికారులు జేబులు నింపుకుంటున్నారు. నిబంధనలు ప్రకారం వేంచర్లు వేసి స్థలం విక్రయాలు చేయాలంటే ప్రభుత్వ రుసుము చేల్లించి ప్రభుత్వ అనుమతి లు తీసుకున్న స్థలంకు రిజిస్ట్రేషన్ చేయాలి. అనుముతులు లేని ప్లాంట్ లు రిజిస్ట్రేషన్ చేయడం తో ప్రభుత్వానికి బారీగా గండి పడతుంది. ఈ తతాంగం జరుగుతున్న జిల్లా ఆధికారుల పట్టించుకోలేదని అరోపణల ఇప్పటి కైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ వసూళ్లు కు అడ్డుకట్ట వేయాలని కొరుతున్నారు.



---



## అధికారుల చెరలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

**రిజిస్ట్రేషన్ శాఖలో చక్రం తిప్పిన ఆ ఎస్ఆర్ లీలల గురించి మరో కథనంలో తెలుసుకుందాం. అనంతపురం జిల్లాలోని ఓ ప్రధాన పట్టణంలో ఉన్న రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న ఆ అధికారి అసోసియేషన్ పదవులను అడ్డుపెట్టుకొని అడ్డదిడ్డంగా చేసిన బదిలీలను పాఠకుల ముందుకు తీసుకొస్తాం. అవినీతి అక్రమాల్లో ఆరితేరిన ఆ సబ్ రిజిస్ట్రార్ వ్యవహారాలు ఎప్పుడు వెలుగు చూస్తాయా అని సొంత రిజిస్ట్రేషన్ శాఖలోని వర్గాలే ఎదురుచూస్తున్నాయంటే అసోసియేషన్ ను అడ్డుపెట్టుకుని ఆయన ఏ విధంగా చెలరేగిపోయారో పాఠకులకు రాబోయే కథనంలో సవివరంగా వివరిస్తాం.**

**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో రెండవ పెద్ద పట్టణంగా ఉన్న తాడిపత్రి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని అదే శాఖకు చెందిన కొందరు అధికారులు చెర పట్టారు. దాదాపు 75 కోట్ల రూపాయల నుండి 100 కోట్ల రూపాయల వరకు వార్షిక ఆదాయం ఉన్న ఈ కార్యాలయానికి ఎందుకు రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్ ను నియమించడం లేదన్న ప్రశ్నకు సమాధానాలు కరవయ్యాయి. దాదాపు మూడేళ్లకు పైగా ఈ కార్యాలయానికి రెగ్యులర్ అధికారి లేడు. సీనియర్ అసిస్టెంట్ గా ఉన్న ఆ అధికారి ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ గా తనదైన శైలిలో విధులను నిర్వహిస్తున్నారు. వాస్తవానికి సీనియర్ అసిస్టెంట్ అయినప్పటికీ ఈయన రేంజ్ మరో లెవెల్ లో ఉంటుందని ఆ కార్యాలయం వర్గాలే చెబుతున్నాయి. తాడిపత్రి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏ పని జరగాలన్నా... అనధికారిక ధరల పట్టిక ఉందని కార్యాలయానికి వివిధ పనులపై వస్తున్న ప్రజలు వాపోతున్నారు. ఆయన అవినీతి అక్రమాల గురించి అటుంచితే..!! అసలు ఈ కార్యాలయానికి రెగ్యులర్ అధికారి రాకుండా మోకాలు అడ్డుతున్నట్టు తెలిసింది. తెరచాటున ( అసోసియేషన్ మాటున ) ఉన్న మరో సబ్ రిజిస్టర్ చక్రం తిప్పుతున్నట్లు తెలిసింది.. రెగ్యులర్ సబ్ రిజిస్టర్ రాకుండా తనవాడైన అధికారిని ఇక్కడ కొనసాగించాలని ఆయన పావులు బలంగా కదుపుతున్నారు.. తాజాగా సెప్టెంబర్ మాసంలో జరిగిన బదిలీల వ్యవహారం మరింత ఆసక్తికరంగా ఉంది. పేరుకి సబ్ రిజిస్టర్ (అసోసియేషన్ లీడర్) అయినప్పటికీ జిల్లాస్థాయిలో ఆయన నడిపిన వ్యవహారాల గురించి 'నేటి దినపత్రిక సూర్య' నిశిత పరిశీలనలో ఎన్నో ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. వాటన్నిటిని మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

### రూ. 100 కోట్ల వరకు వార్షిక ఆదాయం ఉన్నా...

మూడేళ్లుగా ఇన్చార్జి పాలనే ఎందుకు..?

రెగ్యులర్ అధికారి రాకుండా చక్రం తిప్పుతున్న ఇన్చార్జ్ సబ్ రిజిస్ట్రార్..

తాజాగా జరిగిన బదిలీలను శాసించిన ఆ అధికారి బాగోతం మరో కథనంలో..

## అనంతలో నేడు గుత్తి టౌన్ బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభోత్సవం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ నాలుగవ శాఖను అనంతపురంలో నేడు ప్రారంభిస్తున్నట్లు చైర్మన్ జిలాని తెలిపారు. సెక్రటరీ ప్రసాద్ తో కలిసి అనంతపురంలో ఆదివారం మీడియాతో మాట్లాడారు. గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ గుత్తి, గుత్తి ఆర్ఎస్, పామిడిలో మూడు శాఖలను నిర్వహిస్తోందని తెలిపారు. ఖాతాదారులకు మరింత దగ్గరగా ఉండేందుకు నాలుగవ శాఖ అనంతపురంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నేడు జరిగే ప్రారంభోత్సవానికి మంత్రులు పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, గుమ్మనూరు జయరాం ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక ఓబుల దేవర్ నగర్ లోని, విద్యుత్ నగర్ సర్కిల్లో నూతన బ్యాంకును ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## మాడిపోయిన బీరపంటను పరిశీలించిన అధికారులు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం కక్కలపల్లి గ్రామంలో 2.50 ఎకరాలలో రైతులు రైతులు పి.రాజేంద్ర, ఏ.గం గాధర్‌రెడ్డిలు సాగుచేసిన బీర పంటలో తెగులు నివారణ కోసం క్రిమిసంహారక మందు పిచికారి చేయడంతో పంట పూర్తిగా మాడి పోయి ఎండు దశకు చేరుకుంది. రైతు ఫిర్యాదు మేరకు ఉద్యానశాఖ అధికారి నెట్టికంటయ్య, విస్తరణ అధికారి రామాం జినేయులు, వ్యవసాయ విస్తరణ అధికారిణి మురళీలు,గ్రామ ఉద్యాన సహాయకులు దేవేంద్రలు ఆదివారం మాడిపోయిన బీర పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బీర పంటల బూడిద తెగులు పంటల నివారణకు రుద్రంపేట లోని ఓ ఫర్టిలైజర్స్ దుకాణంలో సంప్రదించగా,అక్కడ సిబ్బంది ఇచ్చిన ఎక్స్‌ల్లార్, జంగామైన్, క్లిఫ్ కలిపి పిచికారి చేశారన్నారు.దీంతో బీర పంట పూర్తిగా మాడిపోయిందని రైతుల తమకు ఫిర్యాదు చేశారని తెలిపారు. తాము పంటను పరిశీలించి విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని వారు తెలిపారు.

## ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవి మాదిగలకు కేటాయించాలి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవిని మాదిగలకే కేటాయించాలని ఎస్సీ,ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు కుళ్లాయప్ప కూటమి ప్రభుత్వాన్ని ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఇప్పటికే పలుమార్లు ఎస్సీ కమిషన్ చైర్మన్ మాల సోదరులకు కేటాయించారని తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేపడుతున్న రాష్ట్ర నామినేటెడ్ పదవులలోనైనా ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవిని మాదిగలకి కేటాయించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కూటమి పార్టీల గెలుపు కోసం మాదిగ సోదరులు కీలకపాత్ర వహించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాదిగలను దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మాదిగలకు కేటాయించాలని కుళ్లాయప్ప డిమాండ్ చేశారు.

## ముస్లిం మైనారిటీలకు, మత పెద్దలకు మైనార్టీ దినోత్సవ శుభాకాంక్షలు

### - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మైనార్టీ దినోత్సవం సందర్భంగా ముస్లిం మైనారిటీలకు, మత పెద్దలకు శింగనమల నియోజకవర్గము ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు ముస్లిం మైనారిటీలకు పలు సంక్షేమ పథకాలను అమలు చేసారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఏర్పాటు, హజ్ హౌస్, సబ్సిడీ రుణాలు, దుల్హన్ పథకాలు, రంజాన్ తోఫా, కుట్టు మిషన్లు, మసీదుల మరమ్మతులుకు ఆర్థిక సహాయం, తదితర అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడమైనది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం లో హజ్ యాత్రికులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం, మసీదు ల నిర్వహణ కు 5 వేలు, చంద్రన్న మదర్స నవీన విద్యా పథకం కింద 185 మదర్సలలో 555 మంది విద్యా వాలంటీర్ల నియామకం, ఉర్దూ బాషా పాఠశాలలో ఉపాధ్యాయుల నియామకం మొ. త్వరలోనే అమలు కానున్నాయని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ తెలిపారు. అంతేకాకుండా ఈద్గా, స్మశానవాటికల కొరకు స్థలాలు ఇవ్వనున్నారని శ్రావణిశ్రీ పేర్కొన్నారు.

## ప్రాచీన ఆలయాలపై మరింత సాహిత్యం రావాలి..



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ప్రాచీన ఆలయాల విశిష్టతను తెలపడం కోసం మరింత సాహిత్యాన్ని వెలుగులోకి తీసుకురావాలని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఆచార్యులు, పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ గుండ్లూరు బాలసుబ్రమణ్యం చెప్పారు. చరిత్రకారుడు మైనాస్వామి రాసిన ప్రాచీన ఆలయాల వైభోగం పుస్తకాన్ని పుట్టపర్తిలో ఆవిష్కరించారు. ఆదివారం జరిగిన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మైనాస్వామి చేస్తున్న కృషిని, అనుసరిస్తున్న మార్గాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పరిశోధకులను కోరారు. ఆంధ్ర రాష్ట్రంలో కొన్ని వేల ఆలయాలు ఉన్నాయని వాటికి సంబంధించిన సమగ్ర సమాచారం అతి తక్కువగా లభ్యమవుతుందని, ప్రతి ఆలయంపై ఒక పుస్తకాన్ని తీసుకొని రావాలని దేవాదాయ శాఖకు ఆయన విజ్ఞప్తి చేశారు. పుస్తకావిష్కరణ అనంతరం మైనాస్వామి మాట్లాడుతూ బృహత్తర పర్యాటక వలయం అభివృద్ధిలో భాగంగా తాను ప్రాచీన ఆలయాల వైభోగం పుస్తకాన్ని రాశానని తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లాలోని హేమావతి నుంచి తిరుపతి ,శ్రీకాళహస్తి వరకు గల ప్రాచీన ఆలయాల పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఒక నివేదికను సమర్పించినట్టు తెలియజేశారు. ఆ నివేదిక ఆధారంగా అభివృద్ధి జరిగితే ఆయా ప్రాంతాల రూపురేఖలు సమూలంగా మారడమే కాకుండా ఆయా ప్రాంతాల్లో ఉపాధి పెరుగుతుందని తద్వారా ఆదాయం లభిస్తుందని చరిత్రకారుడు వివరించారు. కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న కదిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మైనాస్వామి సహకారంతో కదిరి నరసింహస్వామి సన్నిధి పై ఒక పుస్తకం తీసుకురావాలని సంకల్పించినట్టు చెప్పారు. ప్రాచీన ఆలయాల వైభోగం గురించి తెలుసుకోవాలంటే, భావితరాలకు తెలియ చెప్పాలంటే ఇటువంటి పుస్తకాలు మరిన్ని రావాలని ఆకాంక్షించారు. ప్రాచీన ఆలయాలను సందర్శించడం ద్వారా మనోవికాసం కలగడమే కాకుండా, ఆచార సంప్రదాయాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కలుగుతుందని వీహెచ్పి నాయకుడు డాక్టర్ వేదవ్యాస్ తెలియజేశారు. పుట్టపర్తి ప్రాధాన్యతను, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సేవలను వివరిస్తూ మైనాస్వామి గతంలో రాసిన పుస్తకాన్ని పునర్ ముద్రించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు కొండమరాజు కోరారు. ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలకు పట్టు కొమ్మలుగా నిలిచిన ఆలయాల గురించి మరింతగా ప్రచారం నిర్వహించాలని పుట్టపర్తి పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్ రత్నప్ప పేర్కొన్నారు. పుట్టపర్తి పట్టణ అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షుడు కోట సత్యం మాట్లాడుతూ ఆలయాల చరిత్ర, సంస్కృతిని వెలికి తీయడం కోసం సుమారు 35 సంవత్సరాల నుంచి మైనాస్వామి పరిశోధన చేస్తుండడం తాను ప్రత్యక్షంగా చూస్తూ ఉన్నానని అభినందించారు. తెలుగుదేశం నాయకుడు సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ ఆలయాల భూములను పరిరక్షించాలని దేవాదాయ శాఖకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీష్, సుధాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, వంగంపల్లి గోపి తదితరులు మైనాస్వామి పరిశోధనను కొనియాడారు.

## వడ్డే ఓబన్న స్ఫూర్తితో వడ్డెర కులస్తులు ముందుకు వెళ్లాలి : ఎమ్మెల్యే

### - వడ్డె ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమర యోధుడు, పోరాటయోధుడు వడ్డే ఓబన్న స్ఫూర్తితో వడ్డెర కులస్తులు పోరాట పటిమతో ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. పట్టణం లోని బైపాస్ లో ఖాద్రి వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరిం చారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో ఏర్పాటు చేసిన వడ్డె బన్న విగ్రహం రాయి కాదని, విగ్రహం అంటే పోరాటం సంకల్పం వడ్డెర కులస్తులు ఎదుగుదల అంటూ స్ఫూర్తిగా అభివర్ణించారు. వడ్డెర కులస్తులు ఎప్పుడు టిడిపి వెంట ఉన్నారని తెలిపారు. గతంలో తాను ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు వడ్డెర కులస్తులు పోటీ చేసినప్పటికీ ఎమ్మెల్యేగా తనను గెలిపించారని పేర్కొన్నారు. దానికి ఎప్పుడు వడ్డెరలకు రుణపడి ఉంటానని చెప్పారు. అన్ని వర్గాలకు చెందిన బీసీల ఐక్యతగా అభివృద్ధి దిశగా ముందుకెళ్లాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో వారికి ఇచ్చిన హామీ మేరకు వడ్డెర కులస్తులకు త్వరలో కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా అధ్యక్షులు అంజనప్ప, జేవి రమణ, ఖాద్రి వడ్డెర సంఘం అధ్యక్షుడు గంగయ్య సైదాపురం రమణ సంపంగి గోవర్ధన్ రమేష్ తో పాటు ఇతర జిల్లాల వడ్డెర సంఘం నాయకులు వడ్డెరలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

### - సమాజ సేవకు పునరంకితమవుదాం



**ధర్మవరం మేజర్ న్యూస్ :** పూర్వ విద్యార్థులుగా సమాజానికి కొంత మేరైన సేవలందించడానికి మన మందరం ముందుకు రావాలని ప్రధానో పాధ్యాయులు రాంప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం ధర్మవరం పట్టణంలోని బి ఎస్ఆర్ బాలుర హైస్కూల్ నందు 2003-2004 సంవత్సరం బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం అట్టహాసంగా సాగింది. వివిధ ప్రాంతాలలో వివిధ వృత్తులలో వివిధ వ్యాపారాల్లో ఉద్యోగాల్లో ఉన్నటువంటి అప్పటి విద్యార్థులంతా ఏకమై ఉపాధ్యాయుల సమయంలో అపూర్వ కలయికను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా బోధన అందించిన గురువులను ఆరాధించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ 20 సంవత్సరాల తర్వాత 2003-2004 సంవత్సరం చదివిన తమ



పాఠశాలలో పూర్వ విద్యార్థుల కలయిక జరుగడం అభినందనీయమన్నారు. 2003-2004 సంవత్సరంలో విద్యను అందించిన విద్యార్థులు ఒక చోటికి చేరడం గత స్మృతులు నెమరు వేసుకోవడం ఆనందించదగ్గ విషయం అన్నారు. అందరూ ఒక చోటికి కలవడమే కాకుండా సమాజానికి తమ వంతుగా విచ్చేసి సేవకులుగా గుర్తింపు పొందాలని వారు కోరారు. అనంతరం తమకు విద్యాబోధన అందించిన ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, సంజీవయ్య, శ్రీనివాసులు, డ్రిల్ మాస్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి

**- తహశీల్దారు (ఎఫ్ఎసి) సురేష్ బాబు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ చేతన్, ఆర్డీవో మహేష్ ఆదేశాల మేరకు మండలములోని వివిధ పంచాయతీలలో గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ (ఎఫ్ ఎ సి) సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ప్రజా సమస్యల పరిష్కారిక వేదిక లో భాగంగా ఈ గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆయా గ్రామసభలలో సంబంధిత అధికారులు ఉంటారని, ప్రజలు తమ యొక్క సమస్యలను ఏవైనా సరే తెలుపుకునే అవకాశం తో పాటు దరఖాస్తును ఇస్తూ తమ ద్వారా రసీదును కూడా పొందవచ్చునని, అనంతరం ఆన్లైన్లో నమోదు చేసి, విచారణ తర్వాత షెడ్యూల్ తేదీ ప్రకారం పరిష్కరించబడునని తెలిపారు. ఇప్పటికే గ్రామాలలో గ్రామ సభల యొక్క వివరాలను సంబంధిత సచివాలయం, వీఆర్వోల ద్వారా తెలియపరచడం జరిగిందని తెలిపారు. ఈ నెల 12న దర్శనమల, 13న నేలకోట, 14న మల్లా కాలువ, 15న ఏలుకుంట్ల, బుడ్డారెడ్డిపల్లి, 19న రావుల చెరువు, 20న తుమ్మల, సుబ్బారావు పేట, 21న పోతుల నాగేపల్లి, 22న గోట్లూరు, 26న చిగిచెర్ల, 27న రేగాటిపల్లి, 28న కునుతురు, 29న ధర్మవరంలో ఉంటుందని తెలిపారు.

# క్రీడలను ప్రోత్సహిస్తున్న సంద రాఘవ అభినందనీయులు

**-ఐదవ రోజు సాగిన క్రికెట్ పోటీలు**

**-ముఖ్యఅతిథిగా హాజరైన వన్టౌన్ సిఐ నాగేంద్ర ప్రసాద్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఎంతోమందిలో క్రీడా నైపుణ్యమున్నప్పటికీ సరైన ప్రోత్సాహం లేక ఇబ్బంది పడుతున్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రముఖ చేనేత నాయకులు సంద రాఘవ ముందుకు రావడం అభినందనీయమని ఒకటవ పట్టణ సీఐ నాగేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నీలో భాగంగా 5 వ రోజు ఆదివారం సిఐ నాగేంద్ర ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. పోటీల్లో రెండు జట్ల మధ్య నువ్వా నేనా అన్నట్లు సాగింది. మొదటిసారి విశ్వనాథ్ వర్సెస్ ఎస్ ఎల్ వి జట్ల మధ్య పోటీలు నిర్వహించగా ఇందులో ఎస్ఎల్వి జట్టు కు విజయం వరించింది. అనంతరం ఛాలెంజర్ వర్సెస్ నాయక్ జట్ల మధ్య పోటీ నిర్వహించగా నాయక్ జట్టు ఘన విజయం సాధించింది. మూడోసారి అర్జున్ టైటాన్స్ వర్సెస్ సోమందేపల్లి పోటీ నిర్వహించగా సోమందేపల్లి జట్టు విజయాన్ని సాధించింది. అనంతరం దంపెట్ల, అగ్రహారం జట్ల తలపడగా అగ్రహారం జట్టు విజయాన్ని అందుకుంది. ఐదవ సారి జరిగిన క్రికెట్ పోటీలో మేడాపురం వర్సెస్ కనగానపల్లి జట్ల మధ్య పోటీ నిర్వహించగా మేడాపురం జట్టు విజయాన్ని అందుకుంది. చివరిగా ఎర్రోనిపల్లి వెర్సెస్ వెంకటన్న లయన్స్ మధ్య పోటీ జరగగా వెంకటన్న లయన్స్ కు విజయం వరించింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రముఖ చేనేత నాయకులు సంద రాఘవ, నిర్వాహకులు జింకా పురుషోత్తం, శ్యాంసుందర్, అఖిల్, జావేద్, భరత్, సాయినాథ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవర కొండ ఉమాశంకర్‌కు సన్మానం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఎరుకుల సంఘ్ ఆర్గనైజేషన్ కార్యదర్శి తెదేపా నాయకులు దేవర కొండా ఉమశంకర్ ను తెదేపా నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఇటీవల సత్యం సాయి జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యునికి నియమితులైన సందర్భంగా బెల్లాలా చంద్ర, మామిడి కాయల హరి ఆయన నివాసనికి వెళ్లి శుభాకాంక్షలు తెలుపుతూ పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే లక్ష్యం

**- రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జయసింహ, నాగభూషణం**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క ముఖ్య లక్ష్యం అని అధ్యక్షులు బి. జయసింహ, కార్యదర్శి డి. నాగభూషణ ,కోశాధికారి వై.సుదర్శన్ గుప్తా, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, క్యాంపు చైర్మన్ గట్టు హరినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) లో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోటరీ క్లబ్ వివిధ రూపాలలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో సేవలను అందిస్తూ పేద ప్రజల మన్ననలను పొందుతుండడం మాకెంతో సంతోషాన్ని ఇస్తోందని తెలిపారు. అంతేకాకుండా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరము రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కూడా నడుస్తోందని తెలిపారు. ఈ కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం రోటరీ క్లబ్బు ,శంకరా కంటి ఆసుపత్రి- బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ- శ్రీ సత్య సాయి జిల్లా వారి సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు గోరకాటి పుల్లమ్మ, కీర్తిశేషులు గోరకాటి పెద్దారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు గోరకాటి ప్రమీలమ్మ గోరకాటి రఘునాథరెడ్డి వ్యవహరించడం పట్ల క్లబ్ తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిబిరానికి వచ్చిన పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన ప్రతి పేదవానికి ఉచిత వైద్యం, ఉచిత ఆపరేషన్లు, ఉచిత రవాణా సౌకర్యం, ఉచితంగా అద్దాలను కూడా పంపిణీ చేస్తున్నట్టు వారు తెలిపారు. ఈ శిబిరంలో 145 మంది కంటి రోగులు పాల్గొనగా అందులో 96 మందికి ఆపరేషన్కు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఆపరేషన్లు చేయించుకున్న వారందరూ కూడా మీ యొక్క ఆపరేషన్లు రోటరీ క్లబ్ ద్వారా నిర్వహించామన్న సమాచారాన్ని ప్రతి ఒక్కరు తెలియజేయాలని తెలిపారు. నేటి ఈ శిబిరానికి విశేష స్పందన రావడం పట్ల అందరికీ రోటరీ క్లబ్ వారు హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేశారు. అంతేకాకుండా నేత్రదానమును కూడా ప్రతి ఒక్కరూ అవసరమైన సమయంలో చేయాలని వారు తెలిపారు. అలా నేత్రదానం చేస్తే రెండు జీవితాలలో వెలుగులు నింపుతారని తెలిపారు. అనంతరం డాక్టర్ రాధిక తో పాటు దాతలను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పల్స్ పోలియో చైర్మన్ రత్నశేఖర్ రెడ్డి, రమేష్ బాబు, శివయ్య ,కొండయ్య , శ్రీనివాసులు రెడ్డి, బండారు వెంకటచలం, మనోహర్ గుప్తా, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల కలయిక

**-నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్న స్నేహితులు**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** అందరి కళ్ళల్లో చెప్పలేని ఆనందం చిన్ననాటి మిత్రులను కలుసుకుని వారి ఆనందానికి అవధుల్లేవు అందరూ కుటుంబ సమస్యలు, ఇతర ఇబ్బందులు అన్నీ ఆప్యాయంగా పలకరించుకున్నారు ఆత్మీయంగా ఒకరి గురించి ఒకరు చిన్ననాటి మధురస్మృతులు గుర్తు చేసుకున్నారు. మండల పరిధిలోని నల్ల బోయినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 మధ్య బ్యాచ్లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణంలో ఆత్మీయ కలయిక నిర్వహించారు. వీరంతా పాఠశాలలో కలుసుకొని చిన్ననాటి కబుర్లతో ఆనందోత్సాహాల మధ్య రోజంతా గడిపారు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు ఎంతో ఆనందంగా గడిపారు. ప్రతి ఏటా స్నేహితులందరం స్నేహితులందరూ కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఒకరి కష్టాల్లో మరొకరు పాలుపంచుకునే విధంగా ప్రత్యేక ప్రణాళికను రూపొందించు ఉన్నారు. ఇలా చిన్ననాటి స్నేహితులంతా కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఈ సమ్మేళనంలో శ్రీకాంత్ రెడ్డి, భాష, నారాయణ స్వామి, రవి, భాగ్య, అరుణ, హేమ, హేమలత రజని తదితరులు పాల్గొన్నారు

# పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**-10 మంది వైసీపీ నాయకులపై కేసు నమోదు**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరంలో ఓ లాడ్జిలో నిర్వహిస్తున్న పేకాట ఆడుతున్న స్థావరంపై ఆదివారం పట్టణ పోలీసులు దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న 10 మంది వైసీపీ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. దుర్గమ్మగుడి సమీపంలో ఓ లాడ్జ్ పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారం రావడంతో వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న 10 మంది వైసీపీ నాయకులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 59వేలు నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకొని సొంత పూచికత్తుపై వదిలిపెట్టారు.

# మౌలానా ముస్తాక్ అహ్మద్‌కు అభినందనల వెల్లువ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ గా మౌలానా ముస్తాక్ అహ్మదును నియమించడం పట్ల ముస్లిం మైనారిటీ సంక్షేమం వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణములోని నోమాని, ముద్రస ఏ కాసి ఫుల్ ఉలూమ్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ సయ్యద్ ఉమర్ ఫారూఖ్ వారు ముస్తాక్ అహ్మద్ కు తమ అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలానా ముస్తాక్ అహ్మద్ మరిన్ని పదవులను అధిరోహిస్తూ ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం కృషి చేయాలని వారు తెలిపారు.

# మనోబంధు సేవలు మరింత విస్తరింపచేస్తాం




**ధర్మవరం మేజర్ న్యూస్:** మనోబంధు సేవలు మరింత విస్తరిం పచేయడానికి స్వచ్ఛందసంస్థలు బాగస్వాములు కావాలని రెడ్ క్రాస్ సొసైటి జిల్లా వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్ తెలిపారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, వివిధ స్వచ్ఛందసంస్థలతో రహదారి మానసిక బాధితుల పునరావాస కల్పించడానికి జిల్లాలలో స్వచ్ఛందసంస్థలను' బాగస్వాములు చేయడానికి మనో బంధు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సత్యనిర్ధారణ అధ్యక్షతన వహించిన సమావేశంలో రెడ్ క్రాస్ సొసైటి జిల్లా వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్ మాట్లాడుతూ.. మనోబంధ్ విశిష్టమైన సేవా కార్యక్రమాన్ని స్వచ్ఛందసంస్థలకు తెలియజేయడానికి వారి ద్వారా రహదారి మానసిక బాదితుల పునరావాస కార్యక్రమాలు నిర్వహించేలా ఉత్తేజం కల్గిం చడానికి డిసెంబరు 3న ధర్మవరంలో పోలా పంక్షన్హాల్ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా మనోబంధు కవిత శీర్షిక ఏర్పాటుచేయనున్నామన్నారు. ఈ సమావేశంలో రోటరీ క్లబ్ ప్రతినిధులుజయసింహ, నరేంద్రరెడ్డి, లయన్ క్లబ్ అధ్యక్షుడు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేయండి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :ఈ నెల 16న అనంతపురం జిల్లా పర్యటనకు వస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేయాలని ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర నాథ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ పై ఏబిసిడి వర్గీకరణకు సమర్థిస్తూ తీర్పు విలువరించడంతో రాష్ట్రంలో ఎబిసిడి వర్గీకరణ కార్యాచరణలో భాగంగా ఈ నెల 16న అనంతపురం జిల్లా పర్యటనకు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్ నాయకులు, మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్రదొడ్డప్ప, సీనియర్ నాయకులు పలక గంగన్న ఎం ఈ ఎఫ్ నాయకులు నరసింహులు ఆర్టీసీ డ్రైవర్ నరసింహులు, భుజంగరావు, గంగాద్రి, కత్తి శీను, లక్ష్మీపతి, జయరాం, గంగన్న తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



తనకల్లు, మేజర్ న్యూస్ : చౌక ధాన్యపు గోడౌన్ లో హమాలి గా పనిచేస్తున్న మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన నరసింహులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి అన్ని విధాల ప్రభుత్వ ఆదుకునే విధంగా చేస్తామన్నారు. సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ అమాలి వర్కర్స్ సమావేశపరిచి వారికి ప్రభుత్వం అందించే సదుపాయాలను గురించి వివరించి వాటిని ప్రభుత్వం అందించే లా కుటుంబానికి సిఐటియు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ వేమన్న, రైతు సంఘం నాయకులు శివన్న, సివిల్ సప్లై యూనియన్ నాయకులు శ్రీరాములు, గంగాధర్, కిష్టప్ప, కొండయ్య, ఫక్రుద్దీన్, శివ, లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు ఓటరు నమోదు స్పెషల్ క్యాంపు



అమడగూరు, మేజర్ న్యూస్: ఎన్నికల కమిషన్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు మండలంలో శని ,ఆదివారాల్లో రెండు రోజులపాటు ఓటర్ల నమోదుకు మండలంలోని ప్రతి పోలింగ్ బూత్ వద్ద బూత్ స్థాయి అధికారులు ఓటరు నమోదు చేసుకుంటారని తహసిల్దార్ రామనాథరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని 26 పోలింగ్ పలు బూతులు తహసిల్దార్ రామనాథరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రామనాథరెడ్డి మాట్లాడుతూ 2025 జనవరి ఒకటి నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ యువకులు నూతనంగా ఓటరు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. మండలంలోని ప్రతి పోలింగ్ బూత్ వద్ద భూత్ ఆఫీసర్లు ఓటర్ నమో చేయించుకుంటారని మండలం లో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మహేశ్వరరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, బూత్ స్థాయి అధికారులు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుతున్న వందే మాతరం టీమ్

తనకల్లు, మేజర్ న్యూస్: మండలం లోని ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా మేమున్నామంటూ ముందుకొచ్చి సహాయ సహకారాలు అందిస్తున్న వందేమాతరం టీం మరోసారి మానవత్వాన్ని చాటింది. ఆదివారం మండల పరిధిలోని రత్న నాయక్ తండాకి చెందిన రాజు నాయక్ భార్య యశోద తీవ్ర మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న విషయం వందేమాతరం టీం దృష్టికి రావడంతో వెంటనే టీమ్ సభ్యులు కొండ్ల రమేష్ తక్షణ సాయంగా రూ. 11500 అందిం చారు. ఈ కార్యక్రమంలో వందే మాతరం టీమ్ సభ్యులు పాల్గొనడం జరిగింది.



# తులసీధామ ఆశ్రమానికి దారి కల్పించండి మహా ప్రభో

### - అధికారులను వేడుకుంటున్న వృద్ధులు, వికలాంగులు





**మడకశిర, మేజర్ న్యూస్:** ఆశ్రమానికి దారి లేక వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బంది పడుతున్న మానవీయ ఘటన మండల పరిధిలోని చత్రం గ్రామ పరిధిలో గల శ్రీ తులసీదామ వృద్ధాశ్రమము వద్ద చోటు చేసుకుంది. తులసీదామా వృద్ధాశ్రమం పెనుగొండ ప్రధాన రహదారి పక్కనే ఉన్నప్పటికీ భూ యజమాని నారాయణప్ప రైతు తన పొలంలో 25 అడుగుల దారిని వదిలారాన్నారు.. గత 23 సంవత్సరాలు క్రితం నుండి వృద్ధాశ్రమం ప్రారంభించారని, అదేవిధంగా వేణుగోపాలస్వామి దేవాలయానికి దారిని రైతు నారాయణ 25 అడుగుల మేర భూమిని రహదారి కోసం వదిలి తన దాతృత్వాన్ని చాటుకున్నారన్నారు. . కానీ ప్రస్తుతం యజమాని నారాయణప్ప కుమారులు దారిని మూసేసి, అడిగితే మాకు చెందిన పట్టా భూమి అని ఆగస్టు 10 వ తేదీన దారిని పూర్తిగా మూసివేసారని వృద్ధులు, వికలాంగులు ఆవేదన వ్యక్తం చేశారు. దారి మూసేసి మూడు నెలలు అయినప్పటికీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని వారు అసహనం వ్యక్తం చేశారు .ఈ సమస్యను జిల్లా రెవెన్యూ అధికారికి కూడా తెలియజేశామని అయినప్పటికీ అధికారుల నుండి స్పందన రాలేదని, అదేవిధంగా. జిల్లా గ్రీవెన్స్ రోజు కార్యక్రమంలో కూడా అధికారులకు అనేకసార్లు విన్నవించిన, అధికారులు పట్టించుకోని పాపాన పోలేదని వారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కారం కోసం అధికారులు చుట్టూ ఎన్నిసార్లు తిరిగినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో అధికారులు నిర్లక్ష్యానికి ఇది ఒక మంచి ఉదాహరణ అని వృద్ధులు, వికలాంగులు తెలిపారు. ఆశ్రమంలో సుమారు 60 మంది అనాధ వృద్ధులు మరియు వికలాంగులు ఉన్నారని , అత్యవసర పరిస్థితులలో ఆసుపత్రికి తీసుకువెళ్లడనికి దారి లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని వారు అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి తమకు తగిన న్యాయం చేసి ఆశ్రమానికి దారిని కల్పించాలని సంబంధిత అధికారులను వారు కోరారు..ఈ కార్యక్రమం లో తులసిధామా వృద్ధాశ్రమం సిబ్బంది,వృద్ధులు, వికలాంగులు,వితంతువులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1983 వ సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల 40 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో అనంతపురానికి చెందిన మార్బ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. బీపీ షుగర్, ఈసీజీ, 2డి ఎకో తదితర పరీక్ష లను ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి నిపుణులైన డాక్టర్ల చే పరీక్షలు కొనసాగించారు. పేద ప్రజలు ఇలాంటి పరీక్షలు నిర్వహించు కోవాలంటే నాలుగు నుండి ఐదు వేల రూపాయలు ఖర్చవుతుందని డాక్టర్ నాగరాజు తెలిపారు. ఈ పరీక్షలతో పాటు అత్యవసర చికిత్సలు అవసరం ఉన్నవారికి అనంతపురంలో ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారు. పేద ప్రజల ఆర్థిక కష్టాలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి నందుకు పూర్వ విద్యార్థులకు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వైద్య బృందానికి పూర్వ విద్యార్థులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు విశ్వనాథరెడ్డి, బాబు ప్రసాద్, మాధవరెడ్డి, సురేష్ గుప్తా, మల్లికార్జున రెడ్డి, కేశవ రెడ్డి, దామోదర్ రెడ్డి, రవి, వాణిశ్రీ, కృష్ణవేణి, శ్రీనివాసులు, కృష్ణారెడ్డి ఈశ్వరయ్య, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన డిఈఓకు వీడ్కోలు సమావేశం

లేపాక్షి, మేజర్ న్యూస్: ఇటీవల బదిలీలల్లో భాగంగా కడపకు జిల్లాకు బదిలీ పై వెళ్లిన సత్యసాయి జిల్లా విద్యాధికారిని మీనాక్షి లేపాక్షి మండల విద్యాధికారులు, ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలు వీడ్కోలు సమావేశం నిర్వహించి, శాలువాతో సన్మానించి పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓలు నాగరాజు నాయక్, కుల్లాయప్ప, మండల పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రమాదాలను నివారించండి..

### ట్రాఫిక్ నిబంధనలు పాటించండి..ఎస్సై శరత్ చంద్ర



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గ్రామస్తులకు, మండల ప్రజలకు శింగనమల ఎస్సై శరత్ చంద్ర ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలియజేశారు. అనవసరంగా రాత్రి సమయాల లో తిరగకూడదని తెలియజేశారు. వాహనదారులు ప్రమాదాల గురి కాకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలియజేశారు .పబ్లిక్ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ దొరికితే మాత్రం తప్పకుండా జరిమానాలు విధిస్తామని తెలియజేశారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలియజేశారు.వివిధ షాపులు, డాబాలు, హోటల్స్ లో మద్యం సేవిస్తూ పట్టుబడితే మద్యం సేవించేవారితో పాటు షాపుల యజమానులకు శిక్షలు తప్పవని హెచ్చరించారు. శింగనమల మండల ప్రజలకు ఎలాంటి సమస్యలున్న పోలీస్ స్టేషన్ కు వచ్చి పోలీసులకు విన్నవించుకోవచ్చని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టిసి వరుణ్‌కు అహుడ చైర్మన్ పదవి ఇవ్వడం శుభపరిణామం..

### - జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి ముప్పూరి కృష్ణ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గ ఇన్చార్జ్ టిసి వరుణ్ కు అనంతపురం హిందూపురం డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పదవి ఇవ్వడం శుభపరిణామమని జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి ముప్పూరి కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనసేన పార్టీ ఆవిర్భావం నుండి ఉమ్మడి అనంతపురం జిల్లాలో పార్టీని ముందుండి నడిపిస్తున్న టీసీ వరుణ్ అహుడాను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తారన్నారు. నాయకత్వ లక్షణాలు కలిగిన వరుణన్న మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ముప్పురి కృష్ణ అభిలాషించారు.

# తెదేపా సభ్యత్వం పొందిన కార్యకర్తలే పార్టీకి సుప్రీమ్

- రూ.100 టీడీపీ సభ్యత్వంతో 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం - భవిష్యత్‌లో సభ్యత్వం లేని వారికి పార్టీలో పదవులు రావు
- పుట్టపర్తి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**నల్లమాడ,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్న కార్యకర్త లే పార్టీకి సుప్రీమ్ అని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. నల్లమాడ లోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం టీడీపీ సభ్యత్వ నమోదు పై మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ లో తెదేపా సభ్యత్వం పొందిన వారికే పార్టీలో పదవులు లభిస్తాయని అన్నారు. ఇందులో పార్టీ ఎలాంటి రాజీ లేదని తెలిపారు. వంద రూపాయలు టీడీపీ సభ్యత్వంతో రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు. టీడీపీ సభ్యత్వం ఉన్న వారికి టీడీపీ లో అత్యంత ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రతి టీడీపీ కార్య కర్తకు టీడీపీ సభ్యత్వ కార్డు రక్షణ కవచం లాంటిదన్నారు. ఇకపై సభ్యత్వం ఉండి పార్టీకి పనిచేసిన కార్యకర్తకే తగిన గుర్తింపు భవిష్యత్తులో ఉంటుందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. సభ్యత్వ కార్డు ఉన్న వారు ప్రమాద శావత్తు మరణిస్తే ప్రభుత్వం నుంచి దహన సంస్కారాల నిమిత్తం రూ.10వేలు సౌకర్యం ఉంటుందని తెలిపారు..టీడీపీ సభ్యత్వ



నమోదు కార్యక్రమం లో పుట్టపర్తి నియోజకవర్గాన్ని ఆంధ్రప్రదేశ్ లో అగ్రభాగంలో నిలపాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మైలే శంకర్ మాజీ కన్వీనర్ దొన్నికోట, కేశవ రెడ్డి, పులగం పల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, నల్లమాడ సర్పంచ్ భారతి బాయి, టీడీపీ నాయకులు బుట్టి నాగభూషణం, మండల యూత్ అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మైలే రామచంద్ర, మైనార్టీ నాయకులు సలాం ఖాన్, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్ రెడ్డి, డి. హనుమంత్ రెడ్డి, డీలర్లు ఎరికే నరసింహయ్య, శంకర నరసింహులు, ఎం. రవీంద్ర ,రవీంద్ర నాయక్, నాగమణి , పులగం పల్లి అశ్వక్ ఖాన్, రమేష్, కుటాలపల్లి శివారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రమణారెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, బాలిరెడ్డి, చిట్టి పాల రాజారెడ్డి, హరినాథ్ రెడ్డి, రెడ్డిపల్లి నారాయణ స్వామి, సాక్షర భారత్ కోఆర్డినేటర్ గంగాధర్, రమణ, తదితర నాయకులు పాల్గొన్నారు.


జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,


# క్రిస్టియన్ ఆస్తులపై చర్చకు నేను సిద్ధం.. మీరు సిద్ధమా..?

- వైసీపీకి గతి లేకనే మీకు జిల్లా ఇన్‌చార్జ్ పదవి - కళ్యాణదుర్గం నుంచి పోటీ చేసి పెనుకొండకు ఎందుకొచ్చారు
- వైసీపీ కార్యకర్తలు కాదు.. నాయకులే భయపడుతున్నారు - కదిరిలో ప్రతి ఐదేళ్లకొకసారి కొత్త కృష్ణుడు
- మహిళ అని గౌరవంతోనే మాట్లాడుతున్నా.. లేకపోతే మరో విధంగా సమాధానం చెప్పేవాళ్లం
-వైసీపీ హయాంలోనే భూ కబ్జాలు అది తెలుసుకొని మాట్లాడాలి - మాజీ మంత్రి వ్యాఖ్యలను తప్పు పట్టిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్‌న్యూస్ :** కదిరిలో క్రిస్టియన్ ఆస్తులకు సంబందించి ఎవరు కబ్జాలకు పాల్పడింది, ఆస్తులను అమ్మేసి సొమ్ము చేసుకొన్నదానిపై నేను చర్చకు సిద్ధం.. మీరు, మీ పార్టీ వారు సిద్ధమా? అంటూ మాజీ మంత్రి ఉషశ్రీచరణ్‌ను కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సవాల్ విసిరారు. ఆదివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ బంగ్లా నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ మీ ప్రభుత్వ హయాంలోనే భూకబ్జాలు చేశారని, మీ మాజీ మంత్రిపెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డిలు ములకలచెరువు నుంచి చిత్తూరు జిల్లాలో పెద్ద ఎత్తునకబ్జాలకు పాల్పడ్డారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అరాచక పాలన కొనసాగించారని, అందుకే ప్రజలకు 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడ్డారన్నారు. వైసీపీకి జిల్లాలోగతి లేక మీకు జిల్లా ఇన్‌చార్జ్‌గా నియమించారని విమర్శించారు. గతంలో కళ్యాణదుర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచి, మంత్రి అయ్యావు..గత ఎన్నికలలో ఎందుకు పెనుకొండకు వచ్చి పోటి చేశావో చెప్పాలన్నారు. మీ పార్టీలోని వారు సచ్చీలుడు అని పేర్కొన్నారని, క్రిస్టియన్ ఆస్తుల విషయంలో నిజాయతీ పరులుఅయితే థర్డ్‌పార్టీగా కోర్టులో కేసు వేసి, కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణ చేయిస్తే దొంగలు ఎవరు తెలుస్తుందన్నారు. దొరికితేనే దొంగ అన్నట్లు మాట్లాడొద్దనిహితువు పలికారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో మద్యపాన నిషేదం అమలు చేశారా? సీపీఎస్‌ను రద్దు చేశారా? మద్యంతో వ్యాపారం చేసింది, గంజాయి వ్యాపారం, ఇసుక వ్యాపారం చేసింది మీ జగన్మోహన్‌రెడ్డినే అన్నారు. గతంలో కౌన్సిలర్‌గా యోగ్యత లేని వ్యక్తి ఎమ్మెల్యే అయి, ఐదు కోట్లకు ఎందుకు అమ్ముడుపోయిన వ్యక్తికి పక్కన పెట్టుకొని



మాట్లాడడం, వడ్డీ వ్యాపారం చేసే వ్యక్తులు రాజకీయాలు మాట్లాడడం సిగ్గు చేటన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత 5 నెలలు పారిపోయిన వ్యక్తి ఇప్పుడు వచ్చి వేధింపులు గురి చేస్తున్నారని చెప్పడం సిగ్గు, శరం లేకుండా మాట్లాడుతున్నారని మండి పడ్డారు. కదిరి నియోజకవర్గంలో ప్రతి ఐదేళ్ల కొకసారి కొత్త కృష్ణుడు వస్తున్నారని, ఎందుకు వస్తున్నారో చెప్పాలన్నారు. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు భయపడద్దని, కేసులు, వేధింపులకు పాల్పడుతున్నారని, బెదిరింపులకు భయపడమని చెప్పారని, వైసీపీ నాయకులే భూ కబ్జాలు చేశారని నాయకులే భయపడుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే సూపర్ సిక్స్ హామీలలో భాగంగానే ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇచ్చామని, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామని, ఫించన్లు పెంపు, మెగా డీఎస్సీలను అమలు చేశామని, మీజగన్మోహన్ రెడ్డి మాదిరిగా ఐదేళ్లు పెంచుకొంటూ పోలేదని, ముందు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. కదిరి నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా 5నెలల కాలంలో చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలను అడిగితే తెలుస్తుందన్నారు. అలాగే కదిరి-రాయచోటి రోడ్డు గుండా నేను, మీరు, మీ ఇన్‌చార్జ్ నడుచుకొంటూ వెళ్దామని, ప్రజలు ఎవరు ఛీ కొడతారో మీకే అర్థమవుతుందన్నారు. మీరు మహిళ అని గౌరవంతో మాట్లాడుతున్నామని, మిమ్మల్ని ఆడపడుచుగా భావించి కదిరి లక్ష్మినరసింహస్వామి దర్శనం చేయించి, చీర, సారెతో గౌరవంగా పంపుతామని, కానీ మీ స్థానంలో మరొకరు ఉంటే మరో విధంగా సమాధానం చెప్పేవాళ్లమన్నారు. తాము కూడా తమ కార్యకర్తలకు చెబుతున్నామని నిజాయతీగా పరిపాలన సాగించాలని, ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని చెప్పానని తెలిపారు. తాను ప్రతిపక్షం బలంగా ఉండాలని కోరుకొంటున్నానని, వైసీపీ పార్టీ నిరంతరం ప్రజా సమస్యలపై బలంగా పోరాడాలని పిలుపునిస్తున్నానని, అప్పుడే ప్రజలు గమనిస్తారని, అప్పుడే ప్రజా సమస్యలపై రెట్టింపు స్థాయిలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తాము అడ్డగోలుగా వెళ్లమని, తాము జవాబుదారిగా పనిచేస్తామని తెలిపారు. కదిరి నియోజకవర్గంలో అభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో మీరు పెంచి పోషించి గంజాయిని, మట్కా, భూకబ్జాలు లేకుండా చూడాలన్న ఉద్దేశంతో పరిపాలన అందిస్తున్నామని తెలిపారు. ప్రజా జీవితంలో నిరంతరం ప్రజల కోసమే బతకాలి అనుకొన్న వాళ్లం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తర్ఫీదు పొందిన నాయకులం మేము అని, అడ్డగోలుగా జగన్మోహన్‌రెడ్డి బ్యాచ్ కాదు మేము అన్నారు. చంద్రబాబు నాయుడు తయారు చేసిన యూనివర్సిటి బ్యాచ్ మేము అని,అందుకు గౌరవంగా మాట్లాడుతున్నామని, మీకు కూడా పదవులు కాదు.. మంచి మాట్లాడడం నేర్చుకోవాలని హితవు పలికారు.



## శింగనమల చెరువులో ఘనంగా కార్తీక దీపోత్సవం

శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని శ్రీ రంగరాయల చెరువులో పలువురు కార్తీక మాసం సందర్భంగా దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ దుర్గా ఆంజనేయ స్వామి దేవాలయ పురోహితులు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతపురం నగర వాసులతో పాటు పలువురు కర్ణాటక వాసులు ఇక్కడికి వచ్చి శింగనమల రంగరాయల చెరువులో దీపాలను వెలిగించి దీపాలను వదలడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇంత పెద్ద చెరువులో తాము దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు.

# ప్రొఫెసర్ సాయిబాబా సంస్మరణ సభ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ప్రజా సంఘాల ఆధ్వర్యంలో న్యూ డెమొక్రసీ పార్టీ కార్యాలయంలో పీడిత ప్రజల ఉద్యమకారుడు ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా గారి సంస్మరణ సభను నిర్వహించడం జరిగినది. సిటిజన్ ప్రోగ్రెషన్ ఫోరం (సిపిఎఫ్) కార్యదర్శి తారకేష్ ప్రజాసంఘాల నాయకులు కలిసి ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. అమరహై ప్రొఫెసర్ సాయిబాబా, పౌరహక్కుల ఉద్యమంలో అమరులైన అసఖ్య వీరులకు జోహార్లు, అమరవీరుల ఆశయాలను సాధిద్దాం, మోడీ ఫాసిస్ట్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం నినాదాలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి, సురేష్ వ్యవహరించారు. ఓ పి డియర్ జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ నాగరాజు, ఏపీ సి ఎల్ సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ , సిటిజన్ ప్రోగ్రెసివ్ ఫోరం కార్యదర్శి తారకేష్, ఏపీ సంచారజాతుల రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల కార్యదర్శి స్వామి దాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అమలాపురం అనే గ్రామంలో 1967 జూలై 24న జన్మించిన ప్రొఫెసర్ సాయిబాబా తన ఐదో ఏటనే పోలియోతో రెండు కాళ్లు పోగొట్టుకున్నాడు తల్లి సహాయంతో అంగవైకల్యాన్ని, కుటుంబ ఆర్థిక వ్యవస్థను అధిగమిస్తూ అత్యంత ప్రతిభావంతుడుగా ఎదిగాడు. తన 28 ఏట హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రవేశించి విద్యార్థి ఉద్యమాల ప్రభావంతో ప్రజా ఉద్యమాలను నడిపాడు. ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న యుద్ధాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. ఆపరేషన్ గ్రీన్ హంట్ కు వ్యతిరేకంగా మరణించే వరకు జాతీయ అంతర్జాతీయ గా సదస్సులను పెట్టి ప్రచారం చేశారు. ఆయన చూపిన పోరాట స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మోడీ ప్రభుత్వం చేస్తున్న ఫాసిస్ట్ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేయడం ద్వారానే మనము ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబాకు నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు యేసు రత్నం, సిఐటియు పట్టణ కార్యదర్శి రమేష్, పట్టణ పేదల సంఘం కార్యదర్శి జిలాన్, డివైఎఫ్ఐ కార్యదర్శి సురేష్, హరిత వికలాంగుల సంక్షేమ సంఘం కార్యదర్శి మోహన్ నాయక్, తదితరులు మాట్లాడం జరిగినది. లెక్చలేర్ పకీరప్ప, ఐఎఫ్టియు కమిటీ సభ్యులు సత్తార్, భాష, విశ్వనాధ్, నారాయణ, రాందాస్, షేక్షావలి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# కొట్నూరులో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**హిందూపురం మేజర్ న్యూస్:-** ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాలమేరకు స్థానిక పట్టణ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు కొట్నూర్ లో ఆదివారం తెలుగుదేశం పార్టీ (2024-26 సం) సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డులోని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సభ్యత్వ నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీలో ఉన్న ప్రతి ఒక్క నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులందరికీ సభ్యత్వ నమోదు చేయిద్దామని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలని సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు నేరుగా బాధితులు కుటుంబానికి పార్టీ అందిస్తుందని ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని కావున ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు చేసుకోవాలని ప్రజలకు వినిపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వార్డు ఇంచార్జ్ చంద్రశేఖర్ , తెలుగు వాణిజ్య విభాగం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొట్నూర్ నాగభూషణ, సీనియర్ నాయకులు అశ్వత్ నారాయణ, సురేష్ ,రామంజి, లక్ష్మణ్, కిష్టప్ప, అశోక్ ,రాము తదితరులు పాల్గొన్నారు.

## 18న వ్యక్తి గత

# అర్జీల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- వ్యవసాయకార్మిక సంఘము రాష్ట్ర కార్యదర్శి బి కేశవరెడ్డి**

**కూడేరు, మేజర్ న్యూస్ :** గ్రామ సచివాలయాల వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 18న వ్యక్తిగత అర్జీల సమర్పణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి కేశవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా 18న నిర్వహించే అర్జీల కార్యక్రమాల కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం కేశవ రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆయా ఇళ్లస్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాసయోగ్యం కాని ప్రాంతాలలో కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇచ్చే 1 సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు)లు ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్లింది అని తెలిపారు. కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్లపట్టాలు యిచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాలపట్ల సుముఖత చూపలేదన్నారు. పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం రూ.1,80,000లు మాత్రమే ప్రకటించడం జరిగింది అన్నారు. ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తిచేయలేమని పేదలెవ్వరూ కూడా ఇంటి నిర్మాణం చేపట్ట లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి జె. మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘము జిల్లా కమిటీ సభ్యులు పెరుగు సంగప్ప, వ్యవసాయ కార్మిక సంఘము జల్లా నాయకులు సూర్య నారాయణ, రమణ, తాలూకా అధ్యక్షులు మాలరాయుడు, సిపిఐ మండల కార్యదర్శి నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.



## యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా

# మూడోసారి శెట్టిపి జయచంద్రారెడ్డి ఎన్నిక



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) సత్యసాయిజిల్లా అధ్యక్షుడిగా ధర్మవరం పట్టణానికి చెందిన శెట్టిపి జయచంద్రారెడ్డి మూడవ సారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. కదిరిలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాలలో ఆదివారం జరిగిన జిల్లా స్వర్ణోత్సవ మహాసభలో ఈ ఎంపిక జరిగింది. ఈయన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా రెండు సార్లు, సత్యసాయి జిల్లా ప్యాప్టోచైర్మన్గా కొనసాగారు. ఈ సందర్భంగా శెట్టిపి జయచంద్రారెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం యూటీఎప్ కొనసాగిస్తుందన్నారు. ప్రభుత్వం ఉపాద్యాయ సమస్యలను పరిష్కరిం చాలని విజ్ఞప్తిచేశారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లాలోని యూటీఎఫ్ నాయకు లు,కార్యకర్తలకు, ఉపాద్యాయుని ఉపాద్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. ఈయన ఎంపికకు యూటీఎప్ ఆంజనేయులు, లక్ష్మయ్య, హరికృష నాయకులు రామకృష్ణనాయక్, సాయిగణేశ్, రామాంజినేయులు,అమర్ నారాయణరెడ్డి, మేరివరకుమారి, లతాదేవి, మల్లేశ్, గోపాల్రెడ్డి తదితరులు హర్షం వ్యక్తంచేశారు.

# ఆకట్టుకున్న రాకింగ్స్ డాన్స్ అకాడమీ నృత్యప్రదర్శనలు




**-విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ**

**ధర్మవరం మేజర్ న్యూస్:** హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియం లో భారత్ ఆర్ట్స్ సమస్త, బాలోత్సవ్ చిల్డ్ర న్స్ డే సెలెబ్రేషన్స్ వేడుకలలో ధర్మవరం రాకింగ్ స్టార్స్ డాన్అకాడమివిద్యార్థులు ప్రతిభ కనబరిచినట్టు డ్యాన్స్ మాస్టర్లోకేశ్ తెలిపారు. ఈ వేడుకలలో ధర్మవరం రాకింగ్స్ డాన్స్ అకాడమీ విద్యార్థులు సోనీ, తన్మాయ్, శ్రావణి,వందన, శిరీష, దిలీప్, కావ్య, సునీల్ చేసిన నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనబరిచారు. దీంతో ఈ విద్యార్థులకు సీనియర్ యాక్టర్స్ దివ్య, జబర్తస్ ఆర్టిస్ట్స్ చేతులమీదుగా సర్టిఫికెట్లను అందించిసత్కరించారు. ఈ అవార్డులు వచ్చేలా ఎంతగానో కృషిచేసిన విద్యార్థులను లోకేశ్, అస్లాంలు అబినందించారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

# తక్షణమే సమస్యలు పరిష్కరించాలి




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కేంద్రంతో పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల అవసరాలు తీరుస్తాయి అనుకుంటే, పాలకులు మాత్రం ప్రజలపై ఉన్నారని, ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, మండల కార్యదర్శి మధుసూదన్, జిల్లా కార్యవర్గ సభ్యులు బాల రంగయ్య డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం పై సిపిఎం ప్రజా పోరు కు సంబంధించి కరపత్రాలను స్థానిక నాయకులు గడియార స్తంభం వద్ద ఆదివారం విడుదల చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను ఉంచుతున్నట్లు నాయకులు తెలిపారు. విద్యుత్ చార్జీలను ప్రభుత్వమే భరించాలని, ఉచిత ఇసుక విధానాన్ని తక్షణమే అమలు చేయాలని కోరారు. నిత్యవసర ధరలు తగ్గించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలన్నారు. నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలని కోరారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల కోసం బడ్జెట్లో రూ.7వేల కోట్ల నిధులు కేటాయించాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, ఉద్యోగుల తొలగింపు నిర్ణయాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. మహిళలు, మైనార్టీలు, దళితులపై దాడులు, అత్యాచారాలు అరికట్టాలని తెలిపారు. పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి, ప్రాజెక్టులు త్వరితగతన పూర్తి చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. కేంద్రం తీసుకొస్తున్న జెమిని ఎన్నికల ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత కరపత్రాలను ప్రధాన క్రీడలలో పలువురికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జ్ఞానమూర్తి, మురళి, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీళ్లు కాదు..విషపు నీళ్లు.!

## - ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న శుద్ధ జల యజమానులు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** ఫ్లోరైడ్ బారి నుండి విముక్తి కలిగామన్న భావన నుంచి శుద్ధ జల మంచి నీళ్లు తాగు తున్నామన్న భ్రమలో మండల వాసులు ఉంటున్నారు.. అయితే మండల కేంద్రమైన నల్లమాడ లో ఉచితంగా ప్రజలకు అందిస్తున్న మంచినీటి కేంద్ర మినహా మిగిలిన అన్ని చోట్ల ప్రజలకు అందించే మంచినీళ్లు కావని అవి విషపు నీళ్లు గా మారా యని కొంతమంది శుద్ధ జల నీళ్లు తాగుతున్న ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. వాటర్ ఫిల్టర్లలో కనీసం ఫ్లోరైడ్ నీళ్లను బయటకు వదలడానికి వేస్తున్న కెమికల్స్ ను దారపు ట్రెడ్డు మార్చక పోవడం చేత అవి విషపు నీళ్లు గానే నీళ్ల ట్యాంకులు లో నింపి బయట ప్రజలకు విక్రయిస్తున్నారు. ఒక్కొక్క క్యాన్ 20 లీటర్లది రూ. 10 నుంచి 15 రూపాయల దాకా ప్రజల నుంచి వసూలు చేసుకుంటున్నారు డబ్బులు ఇచ్చిన ఆ నీళ్లను తాగి అనేక రోగాల బారిన పడుతున్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు. వీటిని పరివేక్షించాల్సిన అధికారులు ఆ వైపు చూడకపోవడం ఇష్టం వచ్చిన రీతిలో నీటిని నింపి ప్రజలకు విక్రయించి సొమ్ము చేసుకోవడం జరుగు తుందన్న ఆరోపణలను సైతం వ్యక్తం అవుతున్నాయి. మంచినీళ్లు అందించాల్సిన శుద్ధ జల యజమానులు వాటిని సైతం వాటర్ ప్యాకెట్ల ద్వారా సంచులు నింపి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. వీటిని పంచాయతీ అధికారులు అనుమ తులు లేకున్నా ఈ వాటర్ ప్లాంట్ల నిర్వహణ ను కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా హోటల్లో సైతం సరియైన భోజనం నాణ్యత కూడా లేదన్న ఆరోపణలు వ్యక్తమవుతు న్నాయి. మండల కేంద్రం కావడంతో చుట్టుపక్కల సమీప గ్రామాల ప్రజలు రెవెన్యూ కార్యాలయం, ఎంపీడీవో కార్యాల యం, పోలీస్ స్టేషన్, ఇతర కార్యాలయా లకు నిత్యం రావడం జరుగుతుంది. అంతేకాకుండా జిల్లా కేంద్రానికి ప్రతి దినం ఉన్నతాధికారులు సైతం ఈ ప్రాంతం నుండి వెళ్లి సమయానికి భోజనాలు తినాల్సిన దుస్థితి. ఏర్పడింది ఎక్కడ కూడా తినడానికి బయట లేకపోవడం చేత మండల కేంద్రం లో ఉన్న హోటల్ నే ఆశ్రయించి ఉన్న దానిని తినాల్సిన దుస్థితి నెలకొందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వీటన్నిటి పై విచారణ నిర్వహించి ప్రజల ఆరోగ్యం కాపాడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# ఘనంగా జాతీయ "ఉర్దూ సెమినార్"

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఉర్దూ భాష అభివృద్ధిలో భాగంగా కడప నగరంలోని ఎస్ కే ఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో గత రెండు రోజులుగా పెద్ద ఎత్తున జాతీయ ఉర్దూ సెమినార్ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అంజుమన్ ఉర్దూ తరక్కి (అభివృద్ధి)సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ సెమినార్కు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక తమిళనాడు కేరళ ఉత్తరప్రదేశ్ మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు. మన ఉమ్మడి జిల్లాల నుండి కూడా పలువురు ఉర్దూ భాష కవులు రచయితలు సాహితీవేత్తలు ప్రజా మరియు ఉద్యోగ మైనార్టీ సంఘాల నాయకులు తదితరులు జిల్లాల నుండి అధిక సంఖ్యలో తరలి వెళ్లి రావడం జరిగింది. సెమినార్ చైర్మన్ సత్తార్ ఫై జి అధ్యక్షత వహించగా కన్వీనర్ గా సయ్యద్ సయ్యద్ హిదయతుల్లా కార్యక్రమాల నిర్వాహకు నిగా వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి జాతీయ ఉర్దూ సెమినార్ చీఫ్ ప్యాట్రెన్ గా తెలుగుదేశం రాష్ట్ర మైనార్టీ నాయకులు అమీర్ బాబు , ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి కడప జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సలీం భాష, కాంగ్రెస్ నాయకులు నజీర్, తిరుపతి యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ సత్తార్ సాహెబ్, ఎస్ టి యు నాయకులు ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉర్దూ భాషాభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. అలాగే ఉర్దూ భాష అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటన్నింటిని పరిష్కరించే దిశగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వపరంగా పరిష్కార మార్గాలు చేపడతామని సెమినార్ కార్యక్రమంలో తెలిపారు. అనంతరం జాతీయస్థాయిలో ఉర్దూ భాష కు జరుగుతున్న అన్యాయం ప్రస్తుత పరిస్థితుల ప్రభావాలపై చర్చ గోష్టి మరియు సమస్యల పరిష్కారం కై వివిధ స్థాయిలో చర్చించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ మరియు ఇతర రాష్ట్రాల నుండి పలువురు ఉర్దూ కవుల ఆధ్వర్యంలో జాతీయ సమైకృత మతసామరస్యం ఉర్దూ భాషాభివృద్ధి అంశాలపై జరిగిన ఉర్దూ ముషాయిరా కవి సమ్మేళనం ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ నేపథ్యంలో ఉర్దూ భాషకు విశేష కృషిచేసిన ఉపాధ్యాయులకు కవులకు రచయితలకు ఘనంగా సన్మానించారు. అనంతపురం పుట్టపర్తి జిల్లాల నుండి అంజుమన్ ఉర్దూ అభివృద్ధి సంఘం తరఫున ప్రతినిధులు వై. ఫక్రోద్దీన్, హిధాయతుల్లా, అబూబక్కర్, వారీస్ , ఉన్న రఫీ తదితరులు పాల్గొని నిర్వహకులను మరియు ముఖ్య అతిథులను అభినందించి వారిని ఆత్మీయ సత్కారం చేశారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణ పరిధిలోని చంద్రమౌళీశ్వర దేవస్థానంలో తెదేపా కార్యకర్త రంగనాథ్ కూతురు వివాహ కార్యక్రమం ఆదివారం జరిపించారు. ఈ వివాహ మహోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే స్వామి హాజరైనారు. తొలుతగా వారు గుండుమల తిప్పేస్వామికి శాలు వాలు కప్పి సన్మానించారు. అనంతరం ఆయన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ ఎమ్మెల్సీ గుం డుమల హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కా ర్యక్రమంలో తెదేపా నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## ఎస్ఐకు సన్మానం



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ,ఎస్టీ ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గార్లదిన్నె మండల ఎస్ఐ మహమ్మద్ గౌస్ జన్మదినం సందర్భంగా స్థానిక పోలీసు స్టేషన్లో పుష్పగుచ్ఛాలు అందచేసి శు భాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, స్టేషన్‌కు వచ్చే ఎస్సీ,ఎస్టీ ప్రజల సమస్యల పరిష్కారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ డి. రవిరాజ్, జేఏసీ నాయకులు మిట్ట రాజా, ఎమ్మార్పీఎస్ కదిరిప్ప,ముకుందాపురం నాగరాజు, ఎస్సీ,ఎస్టీ పరిరక్షణ సమితి బండారు కుళ్లాయప్ప, ఎంఎస్ఎఫ్ సుదర్శన్ ,వడియం పేట ఆంజనేయులు, జంబులదిన్నె నాగరాజు, దేవా,ఆదేన్నా, ఓబుళపతి, విశ్వనాధ్, ఓబులేసు,రమణ,తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో టిడిపి కార్యకర్త మృతి

## - మాజీ మంత్రి పల్లె నివాళులు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గుండె పోటుతో మృతి చెందిన టిడిపి కార్యకర్త గంగాధర్ కుమారుడు శివ కుటుంబాన్ని ఆదివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామ ర్శించారు. మృతుడు శివ చిన్న వయసులో మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుడు శివ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుడు శివ కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయ చంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టాఓబుల రెడ్డి, టీడీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టిప్పు సుల్తాన్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని ఐరన్ బ్రిడ్జి దగ్గర టిప్పు సుల్తాన్ జయంతి వేడుకలను ప్రజాబలం అధ్యక్షుడు నజీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి నగరంలోని ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు కలసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిప్పు సుల్తాన్ తన ధైర్య సాహసాలతో విదేశీ శక్తులపై పోరాడి వీర మరణం పొందాలని ఆయన కుల మతాలకు అతీతంగా దేవాలయాలు మసీదులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆయన ధైర్య సాహసాలకు బిరుదుగా "టైగర్ ఆఫ్ మైసూర్"గా గుర్తిస్తారు, తన ధైర్యం, నాయకత్వం, సాంకేతికత ప్రపంచపు మొట్టమొదటి మెసెల్ మ్యాన్ అది మన భారతదేశానికి చెందిన టిప్పు సుల్తాన్ షహీద్ రహమతుల్లాలి గారు అని మేము చాలా మ పట్ల ఉన్న ఆసక్తితో దేశానికి ఆదర్శమని తెలియజేశారు. ఇంతటి మహనీయుడైన టిప్పు సుల్తాన్ ను గుర్తిస్తూ ఐరన్ బ్రిడ్జి దగ్గర ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కోరారు. గత 13 సంవత్సరాలుగా పోరాటం చేస్తూ ఈ రోజు ఈ కార్యక్రమంలో మేము పోరాడబట్టి చాలా సంవత్సరాలు అయిపోయింది ఇకనైనా విగ్రహ ప్రతిష్టకు అనుమతులు ఇవ్వాలని కోరుకుంటూ ప్రజాబలం అధ్యక్షులు నజీర్ ,జాకీర్ ,ఐ ఎమ్ ఎమ్ మహబూబ్ బాషా , తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ ఇస్మాయిల్ , తెలుగుదేశం పార్టీ అనంతపురం టిఎన్‌టియు సి నగర అధ్యక్షులు పూల భాష, గోల్డ్ బాషా, బషీర్, అమ్మ టీం ముక్తియార్, నాగేంద్ర, పంచర్‌షాప్ షేక్షావలి. వన్నూరుసాబ్, పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడదాం

## - ఏఐయు టి యు సి జాతీయ కార్యదర్శి వర్గ సభ్యుడు సోమశేఖర యాదగిరి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడదామని ఏఐయు టియుసి జాతీయ కార్యదర్శి వర్గ సభ్యుడు సోమశేఖర యాదగిరి పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని ఏపీ ఎన్జీవో హెూం లో తొలి రాష్ట్ర మహాసభా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కుల సాధన కోసం పోరాడదాం అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్ యు సి ఐ రాష్ట్ర నాయకులు రాఘవేంద్ర నేతృత్వంలో ఇటీవల మృతి చెందిన వారికి నివాళులర్పించి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలతో కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ మున్సిపల్ కార్యాలయాలలో పనిచేస్తున్న కార్మికులకు పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో జీతాలు అందించకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ప్రతినెలా ఒకటవ తేదీన వారికి జీతాలు చెల్లించే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల పక్షాన నిలబడి ఏఐయూటీయూసీ కార్మికుల హక్కుల కోసం పోరాడుతారని వారు తెలిపారు. కార్మిక వ్యతిరేక విధానాలను అడ్డుకోవడం కార్మికుల పక్షాన నిలబడడం కార్మికుల హక్కుల సాధన లక్ష్యంగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్మికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐయుటియుసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అనంతపురం, హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ

# చైర్మన్‌గా టిసి వరుణ్ ఎంపిక పట్ల హర్షం

### - చిరు పవన్ అభిమానుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ గుప్తా




మడకశిర మేజర్ న్యూస్: అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్గా జనసేన అధ్యక్షులు పిసి వరుణ్ ఎంపిక పట్ల మడకశిర నియోజక వర్గం.చిరు పవన్ అభిమానుల సంఘం అధ్యక్షులు మరియు జనసేన నాయకులు వెంకటేష్ గుప్తా తమ హర్షం వ్యక్తం చేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత నామినేటెడ్ పోస్టులు భర్తీ లో అనంతపురం జనసేన పార్టీ అధ్యక్షులు పీసీ వరుణ్ కు అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ వరుణ్ కు శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిరు పవన్,అభిమాన సంఘం నాయకులు, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేసిన ఎమ్మార్వో



లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి మండల కేంద్రంలోని పోలింగ్ బూతులు 171, 172, 173, 174, 175, 176, 177, 178 ఆయా పోలింగ్ స్టేషన్లో పరిధిలోగల నూతన ఓటరు నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని మండల తహసిల్దార్ సౌజన్య లక్ష్మీ ఆకస్మిక తనిఖీ చేసి ఓటర్ నమోదు ప్రక్రియ కార్యక్రమం రికార్డులను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో శ్రీ వాల్మీకి మహర్షి నూతన విగ్రహం ప్రతిష్టాపన



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలంలో లక్ష్మీపురం గ్రామంలో శ్రీ వాల్మీకి మహర్షి నూతన విగ్రహం ప్రతిష్టాపన చేశారు. ఈ వాల్మీకి విగ్రహం ప్రతిష్టకు వాల్మీకి రిజర్వేషన్ సమితి శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు బోయ జయచంద్ర పాల్గొని వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాల్మీకులు ఐకమత్యంగా ఉండాలని మన లక్ష్యం ఎస్టీ సాధన సాధ్యం వరకు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి రిజర్వేషన్ సమితి చిలమత్తూరు మండల అధ్యక్షుడు తంగేపల్లి శ్రీనివాసులు, లక్ష్మీపురం వాల్మీకి సంఘం పెద్దలు గంగలప్ప, గంగాధరప్ప, పెద్ద నారాయణప్ప, రాజప్ప, ఆదినారాయణ, అశ్వర్థప్ప ఆర్ రాజప్ప, చంద్రప్ప, కొండప్ప, నాగప్ప మరియు వాల్మీకి గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అహుడా చైర్మన్ టిసి వరుణ్‌కు శుభాకాంక్షలు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఆహుడా చైర్మన్‌గా నియమితులైన టిసి వరుణ్ కు హిందూ పురం జనసేన నాయకులు నిమ్మకాయల రాము శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనం తపురం జిల్లాను ఆహుడా చైర్మన్ టిసి వరుణ్ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందు తుందని జిల్లా ప్రజలు హర్షించే విధంగా ఆయన పనితీరు ఉంటుందని టిసి వరుణ్ ను గుర్తించి ఇంత మంచి పదవి ఇవ్వడం పట్ల సీఎం చంద్రబాబు నాయు డు, కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# ఘనంగా ఎస్వీ డిగ్రీ,పిజి కళాశాల రజతోత్సవం

### - ఆకట్టుకున్న కళాశాల విద్యార్థుల సాంస్కృతిక, డ్యాన్స్ కార్యక్రమాలు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** యస్వీ డిగ్రీ,పిజి కళాశాల స్థాపించి ఇరవైఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవాన్ని ఆదివారం నగరంలోని ఎంవైఆర్ ఫంక్షన్ హాలులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎస్కేయూ రెక్టర్ డా.జి.వెంకటనాయుడు, రిజిస్ట్రర్ డా.రమేష్‌బాబు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత ఎస్వీ కళాశాల చైర్మన్ డా .సి సోమశేఖర రెడ్డి మాట్లాడుతూ కళాశాల 1999లో స్థాపించినప్పుడు 111 మంది విద్యార్థులతో ప్రారంభమై నేడు 3000 మంది కి చేరిందన్నారు. ఈ స్థాయికి చేరుకున్నామంటే మా కళాశాల లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను,కళాశాలలో అత్యాధునిక సౌకర్యాలు,అనుభవజ్ఞులైన అధ్యపకులచే బోధనం అందించడంతోనే సాధ్యమైందని తెలిపారు. కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి మాట్లాడుతూ కళాశాల స్థాపించి 25 సంవత్సరాలు పూర్తిచేసుకుం దంటే, ఇక్కడ పనిచేసే ప్రతిఒక్కరూ అంకిత భావం , కృషి,పట్టుదల ఓర్పు సహనంతోనే సధ్యమైనదన్నారు.ఈ ప్రయాణంలో సహకరించిన ప్రతిఒక్కరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్.ఎ.వి.ప్రసాద్ మాట్లాడుతూ కళాశాలలో వివిధ విభాగాలు,సాధించిన విజయాలు కార్యక్రమాలను వివరించారు.ముఖ్య అతిథిగా ఎస్కేయూ రెక్టర్ డా.జి.వెంకటనాయుడు విద్యార్థులు ప్రస్తుతం వాస్తవ ప్రపంచ నైపుణ్యాలపై దృష్టి పెట్టాలన్నారు.విద్యార్థులు నిరంతరం సృజనాత్మకత ,వినూత్న ఆలోచనలతో ముందుకెళ్ళల న్నారు. మనిషి మెదడు మంచికంటే చెడు కి ఎక్కువ ఆకర్శిస్తుం దన్నారు మన ఆలోచనలను గెలుపువైపు మళ్లిస్తే విజయం సాధించవచ్చునని తెలిపారు.ఎస్కేయు రిజిస్టర్ డా.ఈ.రమేష్ బాబు మాట్లడుతూ గురు బ్రహ్మ గురువిష్ణు గురు దేవోమహేశ్వరః గురు సాక్ష్య పరబ్రహ్మ తస్మాయిశ్రీ గురువేనమః అంటే సృష్టి స్థితి లయలకు కారకులైన బ్రహ్మ విష్ణు మహేశ్వరులతొ సమానంగా గురువును బావించాలన్నారు . అబ్దుల్ కలామ్‌ను ఆదర్శంగా తీసుకుని ఉన్నతమైన లక్ష్యాలను జీవితంలో నిర్దేశించుకొని వాటిని చేరుకోవడానికి సఫలీకృతం చేయాలన్నారు.అనంతర వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.అనంతరం ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలును తిలకించారు .ఈ కార్యక్రమంలో మాజీ ప్రిన్సిపాల్ డా.వై.మధుసూదన రెడ్డి.డా.కె.సరిత, రామ సుబ్బమ్మ సి.సౌజన్య, సి .బిందు,మాజి పిజికల్ డైరెక్టర్ కె.కొండారెడ్డి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు, ఏవో .శ్రీనాథ్,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా టిప్పు సుల్తాన్ జయంతి వేడుకలు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణం లోని ముక్కడిపేటలో హ్యూమనిజం అజ్మతుల్లా ఖాన్ ఆధ్వర్యంలో అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ అధ్యక్షతన టిప్పు సుల్తాన్ జయంతిని ఘనంగా హిందూ ముస్లింలు సంయుక్తంగా జరుపున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సాధుచెట్టి సంఘం అధ్యక్షులు జేవీఎస్ వెంకటస్వామి, విశిష్ట అతిథిగా అఖిలపక్ష ఉద్యమ నాయకుడు బాలాజీ మనోహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దాదాపు 12మంది విద్యార్థులు టిప్పు సుల్తాన్ వేషధారణ మరియు ప్రసంగాలతో అలరించారు. ప్రసంగీకులు మాట్లాడుతూ టిప్పు సుల్తాన్ దేశభక్తి మత సామరస్యం పరమత సహనం సోదరభావం వసుదైక కుటుంబాన్ని ఆచరించి చూపించిన పాలకుడు దసరా ఉత్సవాలను మైసూరు రాజ్యం ఉత్సవాలుగా ప్రపంచ దేశాలు ఒలింపిక్ క్రీడోత్సవాలు ఎలా జరుపుకొంటారో టిప్పు సుల్తాన్ మైసూర్ రాజ్య ఉత్సవాలను జరిపేవారు మల్బరీ సాగు నీటి పారుదల కు ప్రోత్సహించి మద్యపానం నిషేధం విధించి ప్రజా పాలకుడిగా మరాఠా సైన్యం శృంగేరి మఠం ధ్వంసంచేస్తే శృంగేరి మఠం పునర్నిర్మాణం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులకు , టిప్పు సుల్తాన్ వేషధారణ వేసిన విద్యార్థులకు, రక్త దాతలకు సామాజిక సేవకులకు అభినందన మెమెంటోలు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దండోరా నాయకులు ఆనంద్, లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్. మౌలానా ఇస్మాయిల్, మౌలానా ఉస్మాన్ ఘనీ, మౌలానా, తన్వీర్ అహ్మద్, మౌలానా వసీఉల్లా, దాయీ సాదిక్, ఉబెదుల్లా హుసేన్, ముస్తఫా ఖాన్, రియాజ్, అమానుల్లా, హాజీ సుబహాన్, ముజ్జు అల్ హింద్, సలతనత్ ఏ ఖుదాదాత్ అతీక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని జోహార్ టిప్పు సుల్తాన్ టిప్పు సుల్తాన్ ఆశయాలు వర్ధిల్లాలి అని ముగించారు.

## కామ్రేడ్ ఎర్రజెండా గంగన్న అంత్యక్రియలు



**హిందూపురం మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని లేపాక్షి మండల పరిధి సదాశివన్ కాలనీ నందు ఆదివారం కామ్రేడ్ గంగన్న అంత్యక్రియల్లో సిపిఐ, ఏఐటీయూసీ, ఏఐఎస్ఎఫ్, ఏఐకేఎస్ నాయకులు శివప్ప, దాదాపీర్ ,చంద్రశేఖరరెడ్డి, బాబు, చలపతి, గోవిందరెడ్డి, ఇస్మాయిల్ ,గోవిందు పాల్గొని కామ్రేడ్ గంగన్న భౌతిక కాయనికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కామ్రేడ్ గంగన్న మృతి పార్టీకి తీరని లోటు పార్టీలో గత 24సంవత్సరాలు గా పని చేస్తూ అనేక ఉద్యమాలు పోరాటాలలో కీలకముగా పని చేసి కామ్రేడ్ ఐదు గల్లు సదాశివన్ కాలనీ బుపోరాటంలో కీలక పాత్ర వాహించడం జరిగింది. అదేవిధంగా కామ్రేడ్ నీలం రాజశేఖరరెడ్డి ఎన్ ఆర్ కాలనీ బుపోరాటం నందు కీలక పాత్ర వహించడం జరిగిందన్నారు. సిపిఐ మండల సహాయకర్యదర్శి గా వ్యవసాయ కార్మిక సంగం మండల కార్యదర్శి గా జిల్లా నాయకులుగా అనేక పదువులలో నిబద్ధత, క్రమశిక్షణ తో కొనసాగిన నాయకుడు గా మంచి పేరు తో పార్టీలో చివరివరకు ఎర్రజెండా గంగన్న గా పేరు గవించబడినాడు. తను పురేగుడిసె లో కాపురం ఉంటూ పురేగుడిసె లో పరమపదించారు అన్నారు. జోహార్ కామ్రేడ్ గంగన్న , లాల్ సలాం, రెడ్ సెల్యూట్ అంటూ నినాదాలు చేశారు. కామ్రేడ్ గంగన్న ఆశయాలను కొనసాగిస్తాం అన్నారు. ఈ కార్యక్రమం లో గౌతమ్, సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, వెంకటేష్, గంగాధర్ అదేవిధంగా సిపిఐ ,ఏఐటియుసి, ఏఐఎస్ఎఫ్, ఏఐకేఎస్ కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని నివాలులు అర్పించారు.

# హత్య కేసును ఛేదించిన మడకశిర పోలీసు సిబ్బంది

**మడకశిర, మేజర్ న్యూస్ :** గత సంవత్సరంలో మడకశిర మండల పరిధిలోని కోడిగానపల్లి గ్రామం వద్ద హంద్రీ నీవా కాలువ కెనాల్ బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని ఓ శవం ఆచూకీని చేదించి, ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు పెనుకొండ డిఎస్పీ వెంకటేశ్వరులు తెలిపారు. స్థానిక పట్టణ పరిధిలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, మండల పరిధిలోని, కదిరేపల్లి పంచాయతీ కోడిగానపల్లి కెనాల్ బ్రిడ్జి వద్ద పడి ఉన్న గుర్తు తెలియని ఓ మగ శవం పట్ల కదిరేపల్లి విఆర్ఓ హారతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మడకశిర పోలీసులు ఎట్టకేలకు గుర్తు తెలియని ఓ వ్యక్తి శవం ఆచూకీని మడకశిర, గుడిబండ పోలీసులు చేధించి ముద్దాయిలను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. కర్నాటకలోని తుమకూరు నగరంనకు చెందిన మోహన్ కుమార్ గా గుర్తించి కేసు నమోదు చేసుకున్న మడకశిర రూరల్ సీఐ రాజ్ కుమార్, గుడిబండ ఎస్ఐ మునిప్రతాప్ తమ పోలీసు సిబ్బంది దర్యాప్తును ముమ్మరం చేసి తమదైన శైలిలో హత్యకు పాల్పడ్డ ముద్దాయిలకోసం నిఘా పెట్టి గాలింపు చర్యలు చేపట్టి ఎట్టకేలకు శనివారం అరెస్ట్ చేసారన్నారు. కర్నాటక తుమకూరు జిల్లా కు చెందిన 4మంది ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందని డిఎస్పీ వివరించారు. కర్నాటక తుమకూరు నగరం మోహన్ కుమార్



హత్య కేసును చాకచక్యంగా చేధించి ముద్దాయిలను అరెస్ట్ చేసిన మడకశిర రూరల్ సీఐ ఎ. రాజ్ కుమార్, గుడిబండ ఎస్ఐ మునిప్రతాప్, పోలీసు సిబ్బందిలను శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న అభినందిస్తూ వారికి రివార్డు ప్రకటించారని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మడకశిర సీఐ ఎ. రాజ్‌కుమార్, గుడిబండ ఎస్ఐ మునిప్రతాప్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు భయపడవద్దు

## - ఐదేళ్ల తర్వాత మళ్లీ మనదే అధికారం - వైసీపీ జిల్లా ఇన్‌చార్జ్ ఉషశ్రీచరణ్

**కదిరిటౌన్, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా కార్యకర్తలను లక్ష్యంగా అక్రమ కేసులు బనాయిస్తోందని, కేసులకు ఎవరూ భయపడొద్దు మీకు అండగా పార్టీ ఉందని, మీకోసం కోర్టుల ద్వారా పోరాటం చేసి అండగా ఉంటామని వైసీపీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ ఉషశ్రీచరణ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వైసీపీ కదిరి ఇన్‌చార్జ్ మక్బూల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్ర వ్యాప్తంగాప్రతిపక్షాన్ని టార్గెట్ చేసుకొని అక్రమంగా కేసులు పెడుతున్నారని, మీకు అండగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో పాటు జిల్లా, స్థానిక నాయకులు అండగా ఉన్నారని, మీపై కేసులు నమోదు చేసినా భయపడొద్దు.. మీకు మేము అండగా ఉన్నామని తెలిపారు. కదిరి నియోజక వర్గంలో సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు పెట్టారని వారికి తామంతా అండగా ఉంటామని,



మీకు భరోసా ఉంటామన్నారు. రాష్ట్రంలో మళ్లీ మన ప్రభుత్వం వస్తుందని, మన ప్రభుత్వం వచ్చాక కక్ష పూరితంగా వ్యవహరించిన వారిపై కేసులు పెడతామని హెచ్చరించారు. అంతకు ముందు జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి, మొదటి సారిగా కదిరి పట్టణానికి విచ్చేసిన ఉషశ్రీచరణ్‌కు వైసీపీ ఇన్‌చార్జ్ మక్బూల్ అహ్మద్ ఆధ్వర్యంలో ఘన స్వాగత పలికారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా,రాష్ట్ర ప్రధానకార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి, సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులురెడ్డి, మాజీ సమన్వయకర్త ఎస్‌ఎండీ ఇస్మాయిల్, లీగల్ సెల్ నాయకులు లింగాల లోకేశ్వర్‌రెడ్డి, నాయకులు ప్రణీత్‌రెడ్డి, మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముద్దాయి అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

### - పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని నానా దర్గా ప్రాంతానికి చెందిన పఠాన్ ముజాహిద్దీన్ ను అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన మేరకు.. జూలై 11న పట్టణ పోలీస్ స్టేషన్ లో ముద్దాయి పై కేసు నమోదు అయిందని, గంజాయి అక్రమ రవాణా విక్రయ కేసులో ముద్దాయి పరారీలో ఉన్నట్లు తెలిపారు. గతంలో హత్య, అక్రమ కర్ణాటక పద్యం రవాణా, గంజాయి కేసుల్లోనూ ముద్దాయని, పట్టణ పోలీస్ స్టేషన్లో ముద్దాయిపై రౌడీ షీట్ సైతం ఓపెన్ అయినట్లు తెలిపారు. ముద్దాయిని శనివారం సాయంత్రం కదిరి- పులివెందుల రోడ్డులోని పాలిటెక్నిక్ కాలేజ్ సమీపాన అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. ఆదివారం ముద్దాయిని పుట్టపర్తి కోటు నందు హాజరు పరచగా రిమాండ్ విధించడం జరిగిందని.. దీనితో అనంతపురం సబ్ జైలుకు పంపడం జరిగిందని సిఐ తెలిపారు. పట్టణంలో ఎక్కడైనా గొడవలు, అక్రమ గంజాయి రవాణా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుంటే వారిపై సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై నాన్ వేల్బుల్ కేసులు నమోదు చేయడమే కాకుండా వారిపై పోలీసునిఘా ఉంచి రౌడీషీట్లు సైతం ఓపెన్ చేస్తామని హెచ్చరించారు.

## శ్రమదానంలో టిడిపి యువత

తాడిపత్రి మేయర్ న్యూస్: తాడిపత్రి మండల పరిధిలోని పులి ప్రొద్దుటూరు గ్రామ పరిసర ప్రాంతాలలో ఎపుగా పెరిగిన పిచ్చి మొక్కలను, గడ్డిని తొలగించడానికి యువత ఆదివారం శ్రమదానం చేపట్టారు. గ్రామ పరిశుభ్రత కోసం పరిసర ప్రాంతాలలో ఉన్న పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగింపు కోసం టిడిపి నాయకుడు పొలిమేర మురళీమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గడ్డి మందును పిచికారి చేశారు. దీంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.



## వివాహ వేడుకకు హాజరైన మడకశిర ఎమ్మెల్యే



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం చిన్నమట్లగొంది గ్రామానికి చెందిన టిడిపి నాయకులు చెన్నంపల్లి రమేష్ కుమార్తె దివ్యశ్రీ వెడ్స్ అరుణ్ కుమార్ ల వివాహ వేడుకలలో మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తరిమెల కోనారెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, నాయకులు నాగముని ,చంద్రాయుడు, బండి వెంకటనారాయణ , రాగే పరశురాముడు,గురుగుంట్ల నారాయణస్వామి , ముంతా వెంకటేష్ , కోయగూరు పెద్దన్న , బండి పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.



## పేదల కోసం ఉద్యమం.. పేద గుడిసెలోనే మరణం..

లేపాక్షి, మేజర్ న్యూస్ : కూలి నాలి పనులతో జీవనం సాగించే నిరుపేదలతో కలిసి గుడిసెలతో ఉద్యమానికి శ్రీకారం చుట్టి ఆ కలను సహకారం చేసి పేదలకు పట్టాలు పంచి తాను వేసుకున్న గుడిసెలోనే చివరి శ్వాస వదిలిన గొప్ప నాయకుడు సిపిఐ గంగన్న శనివారం రాత్రి అకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ నాయకులు ఐదు కళ్ళ సదాశివ నగర్ చేరుకొని మృతి పట్ల కన్నీటి పర్యంతమయ్యారు. సామాన్య కుటుంబంలో జన్మించిన గంగన్న 2001 నుండి సిపిఐ పార్టీలో చురుగ్గా పనిచేస్తూ పది సంవత్సరాలకు పైగా లేపాక్షి మండల సహాయ కార్యదర్శిగా పనిచేశారు. 2012 నుండి 2015 వరకు ఇల్లు లేని నిరుపేదలతో కలిసి ఉద్యమాన్ని ప్రారంభించగా అప్పటి సిపిఐ నాయకుల మద్దతుతో స్పందించిన అధికారులు సుమారు 40 మందికి నిరుపేదలకు పైగా ఇంటి పట్టాలు మంజూరు చేశారు. గుడిసెలు వేసి ఉద్యమం చేయడంలో గంగన్న కీలక పాత్ర పోషించారు. తనకు ఇల్లు లేకపోవడంతో ఆ పేదల గుడిసెల మధ్యలోనే గుడిసె వేసుకొని ఇప్పటికీ ఆ గుడిసెలోనే జీవనం సాగించారు. అంతేకాకుండా పార్టీ కార్యక్రమాలు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేశారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి చేస్తున్న రాజకీయాల్లో కూడా ఆర్థికంగా లేకపోయినా పార్టీ మద్దతుతో ఎంపీటీసీ సభ్యునిగా పోటీ చేసి తనదైన ముద్ర వేసుకున్నారు. అంతే కాకుండా వ్యవసాయ సంఘంలోనూ కార్మిక సంఘంలోనూ చురుకైన పాత్రను కనబరిచారు. ఐదు కళ్ళ కాలనీలో పార్టీపై ఉన్న నమ్మకానికి గుర్తుగా స్థూపాన్ని ఏర్పాటు చేయాలని పట్టుబట్టి మరి స్థూపం ఏర్పాటు చేశారు. గంగన్న పోరాట స్ఫూర్తి అభినందనీయమని ఆయన లేని లోటు పార్టీకి తీరని లోటుగా పార్టీ నాయకులు విచారణ వ్యక్తం చేశారు. ఆయన అంతక్రియలకు కాంట్రాక్టర్ నారాయణస్వామి సహాయ సహకారాలు అందజేశారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి శివప్ప మృతదేహంపై పార్టీ జెండాను ఉంచి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు దాదా పీర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి బాబు, కుట్నూరు చలపతి గౌతమ్ కుమార్, గోవింద్ రెడ్డి, గోవిందప్ప, వెంకటేష్, నారాయణరెడ్డి, మారయ్య కాలనీవాసులు నివాళులర్పించారు. గంగన్న కుమారునికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని నాయకులు ధైర్యం చెప్పారు.

## జేసీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో కార్తీక మాస జ్వాలాతోరణం

### - పలు సాంస్కృతిక కార్యక్రమాలు

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మహోత్సవాలు జేసీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రతిరోజు అర్చకులు శివపార్వతులకు అభిషేకాలు, అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని 15వ తేదీ శుక్రవారం జేసీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో కార్తీక మాస జ్వాలాతోరణ కార్యక్రమం మరియు మాధవ్ ఈవెంట్స్ నెల్లూరు వారిచే మ్యూజికల్ ప్రోగ్రాం మరియు క్రాకర్స్ షో వంటి పలుసాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలు సాయంత్రం 6 గం నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



### శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి

# ఎంపీ అంబికా రూ.2,01,116లు విరాళం..

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలోని గాంధీ సర్కిల్ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి అనంతపురం ఎం పీ అంబికా లక్ష్మీనారాయణ రూ. 2,01,116లు విరాళం అందించారు. అలాగే ఎంపీ నిధుల్లో రూ.30 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారని ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



### అట్టహాసంగా ఎస్ఎస్‌బీఎన్ హైస్కూల్

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఎస్ఎస్ బీఎన్ హై స్కూల్ లో నిర్వహించిన 2007-08 ఎనిమిది బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం అట్టహాసం నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం ఎస్ఎస్ బీఎన్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు, ప్రస్తుత ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ... మీ విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు ఈరోజు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహణ అంటే ఎంతో కష్టంతో కూడుకున్న పని. అలాంటి పనిని విద్యార్థులు ఎంతో సమయాన్ని వెచ్చించి... అందరిని కలపాలనే ఆకాంక్షతో నిర్వహించడం గర్వకారణంగా ఉందన్నారు. మేం విద్యను నేర్పిన విద్యార్థులు తమ కళ్ళముందే ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడడం మాకు ఎంతో ఆనందపరిచే విషయం అన్నారు. అదేవిధంగా మీ



పూర్వ విద్యార్థులు అందరూ కలిసి మీ బ్యాచ్లో అత్యంత ఆర్థికంగా, అనారోగ్యపరంగా ఇబ్బంది పడుతున్న మిత్రులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. చివరిగా విద్యార్థుల ఆత్మీయ పలకరింపులు, సాంస్కృతి కార్యక్రమాలతో ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అహుడ చైర్మన్‌కు కాయగూరల లక్ష్మీపతి శుభాకాంక్షలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం హిందూపురం డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్గా నియమితులైన అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు టి సి వరుణ్ కు జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి శుభాకాంక్షలు తెలిపారు. వరుణ్ ఇలాంటి పదవులు మరిన్ని అధిరోహించాలని కాయగూరల లక్ష్మీపతి ఆకాంక్షించారు. జనసేన జిల్లా అధ్యక్షులు వరుణ్ కు ఈ పదవి కేటాయించడం పట్ల ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి లకు కృతజ్ఞతలు తెలిపారు.



# సీఎం, డిప్యూటీ సీఎంలకు ప్రత్యేక కృతజ్ఞతలు

### - జనసేన మండల ఉపాధ్యక్షులు చెర్లోపల్లి రామలింగ

శెట్టూరు, మేజర్ న్యూస్ : అనంతపురం మరియు హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ( అహుడ ) చైర్మన్ గ వరుణ్ ను నియమించిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు జనసేన పార్టీ సెట్టూరు మండల ఉపాధ్యక్షులు చెర్లోపల్లి రామలింగ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం హిందూపురం ఉమ్మడి జిల్లాలలో జనసేన పార్టీ అభివృద్ధికి టీసీ వరుణ్ ఎంతో కృషి చేశారని అటువంటి వ్యక్తికి ఉమ్మడి జిల్లాలకు చెందిన అహుడ చైర్మన్ పదవి వివరించడంతో జనసేన పార్టీ నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇలాంటివి మరిన్ని ఉన్నత పదవులు వరుణ్ అన్న అధిరోహించాలని ఆకాంక్షించారు. జనసేన అధ్యక్షులు కొనిదెల పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ పవన్ కళ్యాణ్ ఆదేశాలే శిరోధార్యంగా పనిచేస్తూ వచ్చారని ఉమ్మడి జిల్లాలలో జనసేన పార్టీని ముందుండి నడిపిస్తూ స్థితప్రజ్ఞతకు ప్రతీకగా నిలిచారని జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం కష్టపడి ఉమ్మడి జిల్లాల కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ బలోపేతం కొరకు అహర్నిశలు శ్రమించడం జరిగిందని అన్నారు. ప్రజల పక్షాన నిలబడేతత్వం ఉన్న వరుణ్ అహుడ పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.






ఏపీటీఎఫ్ తిరుపతి జిల్లా శాఖ కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తున్న ఏపీటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్.
**అనంతపురం విద్య మేజర్ న్యూస్**